# హద్దు మీరితే ..అంతే సంగతి..!

-న్యూఇయర్ వేడుకలపై డేగ కన్ను
-హంగామా సృష్టిస్తే కఠిన చర్యలు
-ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన పోలీస్, ఎక్సైజ్‌శాఖలు
-నేటి రాత్రి నుండి జనవరి 1 ఉదయం వరకు ఫ్లైఓవర్ల మూసివేత





**హైదరాబాద్,డిసెంబరు 30,ప్రభాతవార్త:** న్యూ ఇయర్‌కు ఘనంగా స్వాగతం పలికేందుకు నగర ప్రజలు రెడీ అయ్యారు.ఈ నేపథ్యంలో నగర ప్రజలకు పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. రోడ్డు వినియోగదారుల భద్రతా దృష్ట్యా మంగళవారం రాత్రి 11 గంటల నుంచి జనవరి ఒకటవ తేదీ తెల్లవారుజామున 5 గంటల వరకు ఓఆర్‌ఆర్ పై కార్లు, ప్యాసింజర్ వాహనాలకు అనుమతి ఇవ్వడం లేదని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. వేడుకల సందర్భంగా రెచ్చిపోయే యువతకు బ్రేకులు వేసేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.నగరంలోని మూడు కమీషనరేటర్‌ల పరిధిలో వేడుకలు జోష్‌గా జరిగే అవకాశం ఉండటంతో ఉన్నతాధికారులు అన్నిపోలీస్ స్టేషన్‌లకు ఆదేశాలు జారీ చేశారు. వేడుకల్లో శృతిమించి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎలా పాటించాలనే దానిపై సిబ్బందికి సూచించారు. ట్రాఫిక్ సివిల్, పోలీసులతోటు, ఎక్సైజ్,ఎన్ఫోర్స్‌మెంట్ బృందాలు అలాగే ఇతర విభాగాలకు చెందిన పోలీస్ బలగాలను రంగంలోకి దింపారు. పోలీస్‌స్టేషన్ల వారిగా ఏఏప్రాంతాల్లో వేడుకలు జరగుతున్నాయి.వాటికి ఎంతమంది హాజరయ్యే అవకాశం ఉంది.అక్కడ నిర్వహించే కార్యక్రమాల వివరాలను పూర్తిగా సేకరించారు. వేడుకల సందర్భంగా నిషేదిత మాదక ద్రవ్యాలు వాడే అవకాశం ఉడటంతో ఈఅంశాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా నిషేదిత మాదకద్రవ్యాలు సప్లై చేయడం,వాటిని వాడటం వంటివి గుర్తిస్తే కఠిన చట్టాల కింద కేసులు నమోదు చేయనున్నారు.మత్తెక్కించే మద్యం,శరీరం మొత్తం షేక్ చేసి మ్యూజిక్‌ల నడుమ యువత వేడుకల్లో శృతిమించితే ఊరుకోబోమని హెచ్చరిస్తున్నారు. న్యూ ఇయర్ వేడుకల నిర్వాహాకులు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవంటున్నారు.

**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు..**

కొత్తేడాదికి హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో జరిగే ఈవెంట్లను నిబంధనల ప్రకారం రాత్రి 8గంటలనుండి అర్ధరాత్రి ఒంటిగంట వరకు పూర్తి చేయాల్సి ఉంటుంది. డీజే సౌండ్స్‌తో ఇతరులకు ఇబ్బందులు కలిగించే పనులు చేయరాదు. శబ్దం 45డెబిల్స్ దాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వేడుకల్లో భాగంగా బాణాసంచా కాల్చడం నిషేదం .వేడుకలు ప్రారంభం నుండి పూర్తి అయ్యే వరకు వీడియేలు చిత్రీకరించి వాటిని 1,2తేదీల్లోపు కమీషనరేట్స్‌లో అప్పగించాలి. ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకున్నా నిర్వాహకులే బాద్యులు అవుతారని దీనిని దృష్టితో ఉంచుకుని వేడుకలు నిర్వహించుకోవాలని సూచిస్తున్నారు. అంతేకాకుండా నగరంలోని అన్ని రోడ్లపై డ్రంకెన్‌డ్రైవ్‌లు నిర్వహించనున్నారు.చిత్తుగా తాగి డ్రైవింగ్ చేసేవారిపై కేసులు నమోదు చేసి వాహానాలు స్వాధీనం చేసుకుంటామని పోలీసులు తెలుపుతున్నారు.

**నేడు రాత్రి నుంచి ట్రాఫిక్ ఆంక్షలు.. ఫ్లైఓవర్లు మూసివేత...**

న్యూ ఇయర్ సందర్భంగా మంగళవారం రాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు ఎన్టీఆర్ మార్గ్, పీవీ ఎక్స్ ప్రెస్ వే, ట్యాంక్ బండ్ మీదుగా వెహికిల్స్‌కు అనుమతి ఉండదని పోలీసు లు తెలిపారు.ఈఆంక్షలు మంగళవారం రాత్రి 10గంటల నుండి బుధవారం ఉదయం 6గంటల వరకు అమలులో ఉంటాయని తెలిపారు. ఫ్లై ఓవర్ల మూసివేతతో ఈ కింది మార్గాలలో ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశం ఉంది.నాగోల్ ఫ్లై ఓవర్, కామినేని ఫ్లై ఓవర్, ఎల్బీ నగర్ ఎక్స్ రోడ్డులో మల్టీ లెవల్ ఫ్లైఓవర్, బైరామల్ గూడ ఎక్స్ రోడ్ (సాగర్ రింగ్ రోడ్డు), ఎల్బీనగర్ అండర్ పాస్, చింతల కుంట అండర్ పాస్ లోని మొదటి, రెండో లెవల్ ఫ్లై ఓవర్లపై లైట్ మోటార్, టూవీలర్, ప్యాసింజర్ వాహానాలను అనుమతి ఇవ్వబోమని తెలిపారు. ఖైరతాబాద్ ఫ్లైఓవర్ నుంచి నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా బీఆర్‌కే భవన్, తెలుగు తల్లి జంక్షన్, ఇక్బాల్ మినార్, లక్డికాపూల్, అయోధ్య జంక్షన్ లిబర్టీ జంక్షన్ నుంచి అప్పర్ ట్యాంక్ బండ్, ఇక్బాల్ మినార్, రవీంద్ర భారతి, ఖైరతాబాద్ మార్కెట్, నెక్లెస్ రోటరీ, ఖైరతాబాద్ (వినాయక జంక్షన్), సెంన్సేషన్ థియేటర్,నల్లగుట్ట రైల్వే బ్రిడ్జి, సంజీవయ్య పార్కు, రాణిగంజ్ వైపు వెళ్లే పీవీ మార్గ్, మినిస్టర్ రోడ్, సెయిలింగ్ క్లబ్, కవాడిగూడ ఎక్స్ రోడ్, లోయర్ ట్యాంక్ బండ్, కట్టమైసమ్మ టెంపుల్, అశోక్ నగర్, ఆర్టీసీ క్రాస్ రోడ్ సెక్రెటేరియట్ పక్కన ఉన్న మింట్‌కాంపౌండ్ రోడ్డు కూడా మూసివేయనున్నట్లు పోలీసులు తెలిపారు.ఇక న్యూ ఇయర్ కారణంగా సిటీలోకి భారీ వాహనాలకు అనుమతి లేదని ఈ సందర్భంగా పోలీసులు తెలిపారు. ట్రాఫిక్ పోలీసులు నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తారని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిత్యం పర్యవేక్షిస్తుంటారని, సహకరించాలని పోలీసులు కోరారు.

**వాహానాల అనుమతి లేని ప్రాంతాలు..**

-ఖైరతాబాద్ నుండి ఎన్టీఆర్‌మార్గ్,నెక్లెస్‌రోడ్ వైపు ట్రాఫిక్ అనుమతించరు.వాటిని ఖైరతాబాద్ రాజ్‌భవన్‌వైపు దారి మళ్ళిస్తారు.
-బీఆర్‌కే భవన్ నుండి ఎన్టీఆర్ మార్గ్‌కు అనుమతిలేదు.వాటిని ఎగ్బాల్ మినార్ నుండి లక్డీకాపూల్ వైపు దారి మళ్లిస్తారు.
-లిబర్టీ నుండి ట్యాంక్ బండ్ వచ్చేవాహానాలను జీహెచ్ఎంసీ ఆఫీస్ వైజంక్షన్, బిఆర్‌కే భవన్, తెలుగుతల్లి ఫ్లైఓవర్,ఎక్బాల్ మినార్, నుండి రవీద్రభారతి వైపు దారి మళ్లిస్తారు.
-ఖైరతాబాద్ మార్కెట్ నుండి నెక్లెస్ రోడ్‌కు ట్రాఫిక్ అనుమతించరు..మింట్ కాంపౌండ్ నుండి సచివాలయం వెళ్లేమార్గాన్ని మూసి ఉంచుతారు.
-నల్లగుట్ట రైల్వే బ్రిడ్జ్ నుండి సంజీవయ్యపార్క్‌కు అనుమతించరు..వాటిని సైక్లింగ్ క్లబ్ నుండి కవాడిగూడ వైపు దారి మళ్ళిస్తారు.

## అర్థరాత్రి 12.30 గంటల వరకు మెట్రో సేవలు

కొత్త ఏడాదికి స్వాగతం చెబుతూ..హైదరాబాద్ మెట్రో గుడ్ న్యూస్ చెప్పింది. అర్థరాత్రి 12.30 గంటల వరకు మెట్రో సర్వీసులు నడపనున్నట్లు వెల్లడించింది. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌ను దృష్టి పెట్టుకుని..ప్రయాణికుల భద్రత, పార్టీ నుంచి సురక్షితంగా ఇళ్లకు చేరుకునేందుకు మెట్రో తన సర్వీసుల టైం పొడిగించింది. లాస్ట్ సర్వీస్ 12 గంటల 30 నిమిషాలకు టెర్మినల్ నుంచి బయలుదేరి ఒంటి గంట 15 నిమిషాలకు లాస్ట్ స్టాప్ ఉంటుందని, ప్రయాణికులు అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించింది మెట్రో ఎండి ఎన్వీఎస్‌రెడ్డి ప్రకటించారు.

## లిఫ్ట్ అడిగి డబ్బులు వసూలు చేస్తున్న ఇద్దరు అరెస్టు

**తార్నాక, డిసెంబర్ 30 ప్రభాతవార్త:** బస్టాప్‌లో నిలబడిన మహిళకు లిఫ్ట్ ఇచ్చిన పాపానికి ఓ ప్రభుత్వ ఉద్యోగిని బ్లాక్ మేల్ చేసి బెదిరించి డబ్బులు కాజేసిన ఇద్దరి మహిళలను లాలాగూడ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్సై కిషోర్ కథనం ప్రకారం..మల్కాజిగిరి ప్రాంతానికి చెందిన బాల కోటయ్య బార్య భాగ్యలక్ష్మి( 44) పాత నేరస్తురాలు. ఇదిలా ఉండగా భాగ్యలక్ష్మి గత నెల 16న తార్నాక బస్టాప్ వద్ద నిలబడి ఉంది. అటుగా బైక్‌పై వెళ్లుతున్న జెన్‌కో ఉద్యోగిని ఆపి తనకు కాళ్లనొప్పులు ఉన్నాయని లాలాపేట్‌లో డ్రాప్ చేయాలని వేడుకుంది. ఇది నమ్మిన అతను ఆమెకు లిఫ్ట్ ఇచ్చాడు. లాలాపేట్ జిహెచ్ఎంసీ గ్రౌండ్ వద్దకు రాగానే అతనిని లోపలికి తీసుకెళ్లింది. తనపై అసభ్యంగా వ్యవహరించావని తాను పోలీసులకు చెప్పి కేసు పెడుతానని బెదిరించింది. తనకు డబ్బులు ఇస్తే వెళ్లిపోతానని పేర్కొంది. అతని వెంట కుషాయిగూడ ఏటీఎం వద్దకు వెళ్లి అక్కడ ఆమెకు ఫోన్ పే, ఏటీఎం ద్వార రూ.లక్షా యాబై వేలను లాక్కుంది. ఈ నెల 3వ తేదిన కూడా భాగ్యలక్ష్మి తన బంధువు రాలైన వెన్నెల(20) తో సదరు ప్రభుత్వ ఉద్యోగికి ఫోన్ చేయించి డీటీడీసీ కోరియర్ వచ్చిందని కుషాయిగూడ డీమార్ట్ వద్దకు వచ్చి తీసుకెళ్లాలని చెప్పింది. దీంతో అతను నమ్మి అక్కడికి వెళ్లాడు. అతనిని వారు పట్టుకొని మరో సారి భెదిరించి రూ. లక్షా 70వేలను ఫోన్ పే, ఏటీఎం ద్వార వసూలు చేశారు. ఇంతటితో ఆగకుండా వారు మరో సారి ఈ నెల 23న అతని ఇంటి వద్దకు వెళ్లి రెక్కి నిర్వహిస్తున్నారు. ఇది చూసిన ప్రభుత్వ ఉద్యోగి భయాందోళనకు గురై లాలాగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీందో ఇన్స్‌పెక్టర్ రఘుబాబు ఆద్వర్యంలో కిలాడి మహిళలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.భాగ్యలక్ష్మిపై గతంలో చిలుకలగూడ, నేరెడ్‌మెట్, జీఆర్‌పీ పోలీస్‌స్టేషన్ల పరిధుల్లో నిందితురాలిగా ఉంది. ఆమె భాధితులు ఎవరైనా ఉంటె నిర్భయంగా పిఎస్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని ఎస్సై కిషోర్ విజ్ఞప్తి చేశారు.

## ద్విచక్ర వాహానాల దొంగ అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న ఏసిపి మహమ్మద్ మునావర్, ఇన్ స్పెక్టర్ రాములు.

**మెహిదీపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** చాకచక్యంగా ద్విచక్ర వాహానాలను దొంగిలించి తప్పించుకు తిరుగుతున్న ఓ దొంగను అదుపులోకి తీసుకోవడంతో పాటు అతని నుండి రెండు హోండా యాక్టివాలు స్వాధీనం చేసుకున్నారు టప్పాచబుత్ర పోలీసులు. కుల్సుంపుర పోలీస్ డివిజన్ ఏసిపి మహమ్మద్ మునావర్, టపచ్చబుత్ర ఇన్ స్పెక్టర్ రాములు సోమవారం కేసు వివరాలను వెల్లడించారు. ఈనెల 27న సర్వర్ నగర్ కు చెందిన ఎంఏ మునీబ్ ఇంటి ముందు నిలిపి ఉంచిన తన ద్విచక్ర వాహనం హోండా యాక్టివా( టీఎస్13ఈ హెచ్ 9468) చోరీకి గురైందని టప్పా బుత్ర పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తులో భాగంగా జిర్ర ప్రాంతానికి చెందిన మహమ్మద్ ఆమేర్ ను అదుపులోకి తీసుకొని విచారించగా తానే దొంగతనానికి పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. దీంతో నిందితుడి నుండి 2 హోండా యాక్టివాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు నిందితుడిపై నగరంలోని 12 పోలీస్ స్టేషన్ లలో కేసులు నమోదయినట్లు గుర్తించారు. నిందితుడిని రిమాండ్ కు తరలించారు.

## సార్ "డబుల్ బెడ్‌రూం "

-కలెక్టరేట్‌కు పోటెత్తిన జనం..
-ప్రజావాణిలో 1571 దరఖాస్తులు అందజేత




**హైదరాబాద్, డిసెంబరు 30,ప్రభాతవార్త:** ఓవైపు ఇందిరమ్మ ఇండ్ల సర్వే జరుగుతుంగా మరోవైపు డబుల్ బెడ్‌రూం ఇళ్లకోసం కలెక్టరేట్ చుట్టూ జనం చక్కర్లు కొడుతున్నారు. తమ ఇంటికి సర్వేకు రాలేదని మరోసారి కలెక్టరేట్‌లో దరఖాస్తు చేస్తున్నారు. దీంతో గత రెండువారాలగా డబుల్ దరఖాస్తు దారులతో ప్రజావాణికి కిక్కిరిసిపోతుంది. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 1630 దంఖాస్తు వస్తే అందులో 1571 డబుల్‌బెడ్‌రూం దరఖాస్తులు ఉండటం విశేషం. ఈసందర్భంగా కలెక్టర్ అనుదీప్‌దుశెట్టి మాట్లాడుతూ ప్రజావాణికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 1630 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారని అట్టి అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 1630 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 1571,పెన్షన్ 27, ఇతర శాఖలకు సంబంధించినవి 32 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదరపు కలెక్టర్లు కదిరవన్ పి. ముకుంద రెడ్డి, ఆర్డీఓలు రామకృష్ణ, జిల్లా అధికారులు జి ఆశన్న,ఆర్ రోహిణి, పవన్ కుమార్, సుబ్రహ్మణ్యం, ఇలియాజ్ అహ్మద్,రాజేందర్ ,శ్రీరామ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ విధి నిర్వహణలో మరింత పారదర్శకత : సిపి సుధీర్‌బాబు



రాచకొండ ట్రాఫిక్ పోలీసులకు శరీరంపై ధరించే కెమెరాలు అందజేస్తున్న సిపి సుధీర్‌బాబు తదితరులు

**ఉప్పల్, డిసెంబరు 30 ప్రభాతవార్త :** విధి నిర్వహణలో మరింత పారదర్శకత, జవాబుదారీతనం కోసం రాచకొండ ట్రాఫిక్ పోలీసులకు శరీరంపై ధరివంచే కెమెరాలను ప్రవేశపెట్టినట్లు రాచకోండ సిపి జి.సుధీర్‌బాబు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం నేరేడ్‌మెట్‌లోని రాచకొండ సిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సుమారు 50 మందికి శరీరంపై ధరించే కెమెరాలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిపి సుధీర్‌బాబు మాట్లాడుతూ ట్రాఫిక్ విధులలో పాల్గొనే సిబ్బందిని వీటిని ధరిస్తారని, తద్వారా ప్రజలతో వారి ప్రవర్తన, పరస్పర చర్యలు రికార్డు అవుతుంటాయని తెలిపారు. పారదర్శకత, జవాబుదారితనం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజా విశ్వాసం పొందడంతోపాటు, అధికారులు, సిబ్బంది యొక్క ప్రవర్తన చర్యలు ఎప్పటికప్పుడు రికార్డు అవుతాయని తెలిపారు. ప్రజలకు నమ్మకం పెరగడంతోపాటు, అధికారులలతో ప్రజలు సంయమనంతో వ్యవహరిస్తారని తెలిపారు. ట్రాఫిక్ ఉల్లంఘనలు, వివాదాలు, పరిశోధనల విషయంలో రికార్డు చేయబడిన ఫుటేజ్ నమ్మదగిన సాక్ష్యంగా ఉపయోగిస్తామని తెలిపారు. ట్రాఫిక్ విభాగం పనితీరు అధునీకరించేందుకు, పోలీసులకు, ప్రజలకు మధ్య విశ్వాసాన్ని పెంచేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. రహదారి భద్రత మరింత పెంచడమే లక్ష్యంగా సాంకేతికతను ఉపయోగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డిసిపి వి.శ్రీనివాసులు, ఎస్. మల్లారెడ్డి, డిసిపి ఎస్ఒటి ఎ.రమణారెడ్డి, డిసిపి ఎస్ఒటి -2 కె.మురళీధర్, ఈచలాన్ ఇన్‌స్పెక్టర్ ఎస్.ప్రదీప్‌బాబు, ఎస్‌హెచ్ఒ రామలక్ష్మణరాజు, కుషాయిగూడ ట్రాఫిక్ పిఎస్ బి.నరసింహా, మల్కాజిగిరి ట్రాఫిక్ పిఎస్ ఇన్‌స్పెక్టర్లు, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

హైదరాబాద్ వార్త



# ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

-అక్రమ నిర్మాణాలను తనిఖీ చేసి నోటీసులు ఇవ్వాలి
-టౌన్‌ప్లానింగ్ అధికారులకు జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి ఆదేశం



ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న కమిషనర్ ఇలంబర్తి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతశోభన్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్, డిసెంబర్ 30,ప్రభాతవార్త:** ప్రజావాణికి ప్రజల నుండి వచ్చిన విన్నపాల పై ప్రాధాన్యతనిచ్చి సమస్యల సత్వర పరిష్కారం పై ప్రత్యేక చొరవ చూపాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి అధికారులను ఆదేశించారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి లతో కలిసి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...ప్రజావాణిలో టౌన్ ప్లానింగ్ విభాగానికి వచ్చిన ఫిర్యాదులను క్షేత్ర పరిధిలో తనిఖీ చేసి అక్రమ నిర్మాణాలపై నోటీసులు జారీ చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ విభాగానికి వచ్చిన ఫిర్యాదులపై ఇప్పటి వరకు తీసుకున్న చర్యలపై నివేదిక అందించాలన్నారు. అందుకు ప్రత్యేక అడిషనల్ సిసిపి నియమించి ఆయన పర్యవేక్షణలో సమస్యల పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సిసీపీ నీ ఆదేశించారు. తాను టౌన్ ప్లానింగ్ ఆర్జీలపై వారం వారం సమీక్షించడం జరుగుతుందని, క్షేత్ర స్థాయిలో సమస్య పరిష్కారంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలకు వెనుకాడ వద్దని కమిషనర్ సిసిపిని ఆదేశించారు. డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడం పై ఆయా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.ప్రజావాణి ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా 3 విన్నపాలు రాగా,సత్వర పరిష్కారం నిమిత్తం ఆయా విభాగాలకు పంపించడం జరిగింది. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 48 విన్నపాలు రాగా అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 29, ట్యాక్స్ విభాగానికి 9, సి.ఇ మెయింటెనెన్స్ 3, ఫైనాన్స్, హెల్త్, ల్యాండ్ అక్విజిషన్ 2 ఫిర్యాదుల చొప్పున, హౌసింగ్, వెటర్నరీ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందాయి. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 82 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 35, సికింద్రాబాద్ జోన్ లో 18, శేరిలింగంపల్లి జోన్ లో 9, చార్మినార్ జోన్ లో 8, ఎల్బీనగర్ జోన్ లో 11, ఖైరతాబాద్ జోన్ లో ఒక విన్నపం అందింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు, సుభద్ర దేవి, నళిని పద్మావతి, పంకజ, గీతా రాధిక, సరోజ, సత్యానారాయణ, రఘు ప్రసాద్, యాదగిరి రావు, సిసిపి శ్రీనివాస్, అడిషనల్ సి.సి.పి లు గంగాధర్, ఎస్టేట్ అధికారి ఉమా ప్రకాష్, వాటర్ వర్క్స్ డి.జి.ఎం. సాయి రమణ, హౌసింగ్ ఈ ఈ పి.వి రమణ, రాజేశ్వర్ రావు, యు.బి.డి డైరెక్టర్ శ్రీనివాస రావు, ఫుడ్ సేఫ్టీ అసిస్టెంట్ కంట్రోలర్ మూర్తి రాజు, సి.ఎం.హెచ్.ఓ డా.పద్మజ, చీఫ్ వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్, డిప్యూటీ సి.ఇ.ఓ పనస రెడ్డి, రెవెన్యూ జె.సి మహేష్ కులకర్ణి, యు.సి.డి జె.సి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంత లేకపోతే ట్యాంకర్ల ధర డబుల్

-ట్యాంకర్ల ఎక్కువ బుకింగ్ అయ్యే ప్రాంతాలలో ప్రత్యేక నోడల్ అధికారి
-సూక్ష్మ స్థాయి ప్రణాళికలు రూపొందించండి
-అధికారులకు ఎండి అశోక్ రెడ్డి ఆదేశం

**హైదరాబాద్, డిసెంబరు 30 ప్రభాతవార్త :** వేసవి కార్యాచరణ కోసం సూక్ష్మ స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారుల్ని ఎండి అశోక్ రెడ్డి ఆదేశించారు. జలమండలి ఉన్నతాధికారులు, సిజిఎం, జిఎంలతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండి మాట్లాడుతూ వేసవిలో సమర్థంగా తాగునీరు సరఫరా చేసేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించాలన్నారు. గత వేసవిలో డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే సిద్ధం కావాలన్నారు. వేసవిని సమర్థంగా ఎదుర్కొనేందుకు ఫిబ్రవరి 15 నుంచి జూన్ 15 వరకు 120 రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ చేపడతామని వెల్లడించారు. ఈ సమయంలో తాగునీటి సరఫరా, సమయాల్లో సూక్ష్మ పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ఇలా చేయడం వల్ల ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తాగునీటి సరఫరా చేయవచ్చన్నారు. తాగునీటి సరఫరా, పైపులైన్లకు సంబంధించి ఏవైనా పనులు ఉంటే ఇప్పుడే పూర్తి చేసుకోవాలని సూచించారు. నూతన పైపులైన్ల నిర్మాణం, ఇతర సామగ్రి అవసరాలుంటే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కోరారు. ఒక సంవత్సరంలో ప్రధానంగా 6 డివిజన్లలోని 20 సెక్షన్ల నుంచి అధికంగా ట్యాంకర్లు బుక్ అయ్యాయని తెలిపారు. గత వేసవిలో వంద కుటుంబాలు 31 వేల ట్రిప్పులను బుక్ చేశారన్న ఎండి వారికి ఈ పరిస్థితి ఎందుకు తలెత్తిందో కారణాలు తెలుసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు. మరోవైపు 40 వేల కుటుంబాలు 70 ట్యాంకర్ బుక్ చేశారన్నారు. వీరి ప్రాంగణాల్లో సర్వే చేస్తే 18 వేల కుటుంబాలు మాత్రమే ఇంకుడు గుంతల నిర్మాణాలు కలిగి ఉన్నాయన్నారు. మిగిలిన వారికి నోటీసులు ఇచ్చామని తెలిపారు. ఇంకుడు గుంతలు నిర్మించుకోకుంటే వచ్చే ఏడాది నుంచి ట్యాంకర్ రేట్లు రెట్టింపు చేస్తామని పేర్కొన్నారు. గత 15 రోజులుగా ట్యాంకర్ల బుకింగ్ పెరిగిందని, అయితే క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి గడువు దాటకుండా ఎప్పటి ట్యాంకర్ అప్పుడే డెలివరీ చేసినట్లు ఎండి తెలిపారు. దీంతో పెండెన్సీ లేకుండా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఈ ఏడాది ట్యాంకర్లు అధికంగా బుక్ చేసుకునే ప్రాంతాల్లో స్పెషల్ ఆఫీసర్‌లను నియమిస్తామని ఎండి తెలిపారు. వీరు పరిస్థితుల్ని పర్యవేక్షిస్తారన్నారు. డిజిఎం స్థాయిలో డివిజన్‌కు ఒక నోడల్ ఆఫీసర్లను సైతం నియమిస్తామన్నారు. ఈడి మయాంక్ మిట్టల్ మాట్లాడుతూ ట్రాన్స్ మిషన్ లైన్ల మీద ఎమర్జెన్సీ, జంక్షన్ పనులు, వాల్వ్, లీకేజీ పనులు పూర్తి చేసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని పేర్కొన్నారు. ఈ మీటింగ్ లో ఈడి మయాంక్ మిట్టల్, ఈఎన్‌సి రెవెన్యూ డైరెక్టర్ విఎల్ ప్రవీణ్ కుమార్, ఆపరేషన్ డైరెక్టర్లు స్వామి, అమరేందర్ రెడ్డి, పర్సనల్ డైరెక్టర్ సుదర్శన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రిసోర్స్ పర్సన్స్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

-రాష్ట్ర అధ్యక్షులు సునీత, గౌరవాధ్యక్షులు రూప్‌సింగ్



ధర్నాలో నినాదాలు చేస్తున్న తెలంగాణ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆర్‌పీల సంక్షేమ సంఘం నాయకులు

**ధర్నాచౌక్, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ పరిధిలో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్స్ ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆర్‌పీల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మానుకోట సునీత, గౌరవాధ్యక్షులు ఎల్.రూప్‌సింగ్‌లు డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ ఆర్‌పీల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిధిగా హాజరై ఎల్ రూప్‌సింగ్ మాట్లాడుతూ పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ పరిధిలో పనిచేస్తున్న 6వేల మంది ఆర్‌పీలు అతి తక్కువ గౌరవ వేతనం పొందుతున్నారని, తక్షణమే ఆర్‌పీలకు గౌరవ వేతనం 26వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. 2024జూన్ నుండి డిసెంబర్ వరకు పెండింగ్ ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలని, అధికారులు చేస్తున్న ఒత్తిడి, వేధింపులు, వెట్టిచాకిరాలను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. జీవో నెంబర్ 164 ప్రకారం వీఎల్ఆర్ స్త్రీనిధి, లోకల్ బాడీ నిధుల నుండి ఆర్‌పీలకు గౌరవ వేతనాలు ఇవ్వాలనే నిబంధనలను తొలగించి, ఎస్ఈఆర్‌పీ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ వీఓఏల మాదిరిగా ప్రభుత్వ పరంగా ప్రత్యేక నిధులు కేటాయించి, గౌరవ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మానుకోట సునీత మాట్లాడుతూ వీఓఏల మాదిరిగా ఆర్‌పీలకు కూడా పీఆర్‌సీ అమలుచేయాలని, ఆర్‌పీలకు గుర్తింపు వచ్చే విధంగా ఒకే విధమైన డ్రెస్ కోడ్‌లను అమలుచేసి, జాబ్ చార్ట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్రేడింగ్ విధానం, మూడునెలలకు ఒకసారి ఈసీల తీర్మానాలు రద్దు చేయాలని, ఆర్‌పీలకు పది లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నాకు బీఆర్ఎస్ కార్మిక సంఘం నేతలు జి.రాంబాబుయాదవ్, పి.నారాయణ, వి.మారయ్యలు మద్దతు తెలుపగా, తెలంగాణ పట్టణ పేదరికి నిర్మూలన సంస్థ ఆర్‌పీల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంకణాల ఎమతి, ఎస్.కే.జహార తదితరులు పాల్గొన్నారు.



## కుత్బుల్లాపూర్‌లో ప్రజావాణికి సమస్యల వెల్లువ

**కుత్బుల్లాపూర్, డిసెంబరు 30 ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్లలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి సమస్యలపై ఫిర్యాదులు వెల్లువెత్తాయి. కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలో సోమవారం ఉపకమిషనర్లు వడ్డేపల్లి నర్సింహ్మా, మల్లారెడ్డిల ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు సమన్వయంతో ఫిర్యాదులు స్వీకరించారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో ఉపకమిషనర్ వడ్డేపల్లి నర్సింహ్మా అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం తొమ్మిది అంశాలపై ఫిర్యాదులు అందగా అందులో ఇంజనీరింగ్ విభాగానికి నాలుగు, టౌన్‌ప్లానింగ్ విభాగానికి మూడు, సానిటేషన్ విభాగం, ఎలక్ట్రిక్ విభాగానికి ఒక్కొక్క ఫిర్యాదులు అందినట్లు ఉపకమిషనర్ వడ్డేపల్లి నర్సింహ్మా తెలిపారు.

**గాజులరామారం సర్కిల్(26) పరిధిలో...**

గాజులరామారం సర్కిల్(26)లో ఉపకమిషనర్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగానికి ఒక్కఫిర్యాదు నమోదైనట్లు తెలిపారు. సమస్యల ప్రాతిపదికన వాటి పరిష్కారానికి వెంటవెంటనే చర్యలు చేపడుతున్నట్లు ఆయా ఉపకమిషనర్లు తెలిపారు.

### అన్నదానంతో మరింత ప్రాముఖ్యం : కార్పొరేటర్ వీరేందర్‌రెడ్డి

**నిజాంపేట్, డిసెంబరు 30 ప్రభాతవార్త :**

ఆసుపత్రుల ముందు రోగులతోపాటు వారి బంధువులకు సైతం అన్నదానకార్యక్రమం ద్వారా ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు సేవాతత్పరతకు పాటుపడుతున్నారని బాచుపల్లి కార్పొరేటర్ కొలను వీరేందర్‌రెడ్డి కొనియాడారు. సోమవారం ఆమావాస్య అన్నదానకార్యక్రమంలో బాగంగా ఆర్యవైశ్య మేడ్చెల్‌జిల్లా వ్యవస్థాపక కోశాధికారి తూములూరి అనిల్‌కుమార్‌గుప్తా , సంఘ ప్రతినిధుల ఆధ్వర్యంలో బాచుపల్లి మమత ఆసుపత్రిముందు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్పొరేటర్లు కాసాని సుధాకర్, కొలను వీరేందర్‌రెడ్డిలు ముఖ్యఅతిధులుగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా తూములూరి అనిల్‌కుమార్ గుప్తా మాట్లాడుతూ శ్రీక్రోధి నామసంవత్సర ధనుర్మాస అమావాస్యను పురస్కరించుకుని అన్నదానాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రదీప్, వంగపల్లి నవీన్‌కుమార్, బార్గవ్, పద్మావతి, వినయ్, కిరణ్, మహాదేవ్, సౌమ్య తదితరుల ఆధ్వర్యంలో వందలాదిమంది పేషంట్లు, వారి బధువులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## వాసవిక్లబ్ ఆధ్వర్యంలో చింతల్‌లో అన్నదానం

**కుత్బుల్లాపూర్, డిసెంబరు 30 ప్రభాతవార్త**

చింతల్‌లో ఆర్యవైశ్య సంఘ ప్రతినిధుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహించారు. వాసవిక్లబ్ చింతల్, కుత్బుల్లాపూర్ ప్రతినిధులు బుచ్చిరాములు గుప్తా ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన కార్యక్రమం గత కొన్ని నెలలుగా నిర్వహిస్తున్నారు. సోమవారం చింతల్ స్వర్గీయ కె.ఎం.పాండు విగ్రహం ఆవరణలో నిర్వహించిన అన్నదానకార్యక్రమంలో బాగంగా ఉచితంగా నిర్వహించిన కార్యక్రమంలో పెద్దసంఖ్యలో ప్రజలు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈసందర్భంగా బుచ్చిరాములు గుప్తా మాట్లాడుతూ ప్రతినెల అన్నదానకార్యక్రమాన్ని ఆర్యవైశ్య ప్రతినిధుల నాయకత్వంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుల, మత, ప్రాంత బేధంలేకుండా అన్ని వర్గాలకు అన్నదానకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయనతెలిపారు.

### సెట్విన్ కార్యకలాపాల విస్తరణకు ఏర్పాట్లు : పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:** సికింద్రాబాద్‌లోని సెట్విన్ కేంద్రం కార్యకలాపాలను విస్తరించేందుకు ఏర్పాట్లు జరుపురున్నామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ తెలిపారు. సితాఫలమండిలో నిర్మిస్తున్న సెట్విన్ భవనం కొత్త అంతస్తుల నిర్మాణం పనులను పద్మారావు గౌడ్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత దశాబ్ద కాలంలో సెట్విన్ ద్వారా వివిధ ప్రాంతాలకు చెందిన పేద, మధ్య తరగతుల విద్యార్థులకు శిక్షణను కల్పించి ఉపాధిని ఏర్పరిచామని, మరిన్ని కొత్త కోర్సులను ప్రారంభించేందుకు వీలుగా అదనంగా వసతిని కల్పించేందుకు భవనాలను నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు. నిర్మాణం పనుల్లో నాణ్యతను పాటించాలని, వివిధ కోర్సుల నిర్వహణకు వీలుగా భవన సముదాయాన్ని నిర్మించాలని పద్మారావు గౌడ్ సూచించారు. సితాఫలమండీ సెట్విన్ సెంటర్ ఇంచార్జ్ అనిత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### డివిజన్ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి : కార్పొరేటర్ సామలహేమ



జోనల్ కమిషనర్‌తో సమావేశమైన కార్పొరేటర్ సామలహేమ

**సికింద్రాబాద్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:** సీతాఫల్‌మండి డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయాలని, నూతన పనులను త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని జీహెచ్‌ఎంసీ సికింద్రాబాద్ జోనల్ కమిషనర్‌కు సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సామలహేమ వినతి పత్రాన్ని అందజేశారు డివిజన్ సమస్యల పరిష్కారం కోసం సోమవారం జోనల్ కమిషనర్ రవికిరణ్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ లో జరుగుతున్న సీసీ రోడ్ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయాలని కోరినట్లు ఆమె తెలిపారు పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని కోరినట్లు వాటికి ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రవి కిరణ్ జిహెచ్‌ఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు

**-చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ వెంకన్న**



జిహెచ్‌ఎంసి చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ వెంకన్నకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

**చార్మినార్, డిసెంబరు 30 ప్రభాతవార్త :** శ్రీ వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయనున్నామని చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ వెంకన్న తెలిపారు. చార్మినార్ సమీపంలోని శ్రీ బాలాజీ మందిరం ప్రధాన అర్చకులు శృంగారం రమణాచార్యులు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు ప్యారసాని వెంకటేష్‌లు చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ వెంకన్నను కలిసి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలలో పాల్గొనాలని కోరుతూ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ వెంకన్న మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వటం జరిగిందని తెలిపారు.

### చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

**చిక్కడపల్లి, డిసెంబరు 30 ప్రభాతవార్త:** చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో అన్నదాన కార్యక్రమం కార్యక్రమం సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చేపూరి లక్ష్మణ్, పల్లెర్ల రమేష్, కోశాధికారి తుడుపు నూరి రవీందర్ గుప్తా ఆధ్వర్యంలో దాతలు నరసింహారావు, సహదాత వివన్ నాగరాజు సహకారంతో జరిగింది.

## న్యూ ఇయర్ ఈవెంట్ల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి

**- మాదాపూర్ ఎస్ఓటి డిసిపి శోభన్ కుమార్**



నార్సింగి ఎస్‌ఓటి పిఎస్‌లో కొత్త సంవత్సరం కార్యక్రమ నిర్వాహకులకు సూచనలు చేస్తున్న మాదాపూర్ ఎస్‌ఓటి డిసిపి పి.శోభన్ కుమార్.

**నార్సింగి, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** మాదాపూర్ జోన్ పరిధిలో న్యూ ఇయర్ ఈవెంట్లు నిర్వహించే యజమానులు ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని, ఏమైన అవాంఛనీయ సంఘటనలు జరిగితే యాజమాన్యంపైనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఓటి డిసిపి పి.శోభన్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం నార్సింగి ఎస్ఓటి పోలీసు స్టేషన్ ఆవరణలో ఈవెంట్ల నిర్వాహకులతో సమావేశమై, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిసిపి శోభన్‌కుమార్ మాట్లాడుతూ ఈవెంట్ల పేరుతో యువతను ఆకట్టుకునేందుకు డ్రగ్స్ వాడితే కఠినమైన శిక్షలు అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అలాగే శబ్దకాలుష్యం, అగ్నిప్రమాద నివారణ మార్గాలు, మహిళా భద్రత, సమయపాలనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈవెంట్ జరిగే ప్రాంతం మొత్తం కవర్ అయ్యేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, రద్దీని దృష్టిలో ఉంచుకొని అవాంఛన సంఘటనలు జరుగకుండా ప్రత్యేక సిబ్బందిని నియమించుకోవాలని, అయినా పరిస్థితి అదుపులోకి రాకపోతే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. 31.డిసెంబర్ రాత్రి మొత్తం ప్రతీ కూడలిలో తప్పకుండా డ్రంక్‌అండ్‌డ్రైవ్ చేయడం జరుగుతుందని, పట్టుబడితే భారీ ఎత్తున జరిమానాలు విధించడం జరుగుతుందని, అవసరమైతే డ్రైవింగ్ లైసెన్సులను కూడా రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈవెంట్ల నిర్వాహకులు నడుచుకోలని, హద్దుమీరి ప్రవర్తిస్తే చట్టం తన పని తాను చేసుకుపోతుందని, ఆ తరువాత విచారించి లాభముండదని మాదాపూర్ జోన్ ఎస్ఓటి డిసిపి శోభన్ కుమార్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఓటి అడిషనల్ డిసిపి పి.శ్రీనివాస్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ఎన్.సంజయ్ కుమార్, ఎస్.ఐలు బాలరాజు, శ్రీని వాస్‌లతో పాటు న్యూ ఇయర్ ఈవెంట్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

## 11న జరిగే ఛలో తిరుపతి విజయవంతం చేయాలి : ఆర్.కృష్ణయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ తదితరులు

**హైదరాబాద్, డిసెంబరు 30,ప్రభాతవార్త:**

జనవరి 11న తిరుపతిలో జరిగే ఛలో తిరపతి "ఏపీ విద్యుత్ బిసి ఉద్యోగుల రాష్ట్రమహాసభలనువ విజయవంతం చేయాలని ఎంపి .ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టాలనిబీసీల ఉద్యమానికి బీసీ ఉద్యోగులు నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. ఈమేరకు సోమవారం విద్యానగర్లోని బీసీ భవన్లో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. ఉద్యోగులు ఐకమత్యంగా ఉద్యమిస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. దేశ జనాభాలో 56 శాతం జనాభా గల బీసీ కులాల పేరు మీద విడిపోవడం వల్ల న్యాయమైన డిమాండ్లు సాధించలేకపోతున్నామని అన్నారు. బీసీలలో బానిస ఆలోచన విధానం పోవాలని, ముఖ్యంగా బీసీలు తెగించి పోరాడకపోతే బానిస బతుకులు వస్తుందన్నారు. 75 సంవత్సరాల తర్వాత రాజ్యాంగ హక్కులు కల్పించకపోతే ఇదేమి ప్రజాస్వామ్యం అని ఆయన ప్రశ్నించారు. బీసీ కోటా క్రింద ఉద్యోగాలు వచ్చాయి ఈ కులాల నుంచి వచ్చినందున కులాల అభివృద్ధి కోసం పోరాడే సాంఘిక బాధ్యత భజస్కంధాలపై వేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈసందర్భంగా బిసి సంక్షేమ సంఘం ఏపీ కార్యదర్శిగా కె.సతీష్, వైస్ ప్రెసిడెంట్‌గా శేషుకుమార్, సెక్రటరీగా సర్వేశ్వర్‌రావులను నియమించారు. ఈకార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నీల వెంకటేష్, రామకృష్ణ, నందగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రెడిమిక్స్ వాహనం బీభత్సం...ఒకరి మృతి ఇద్దరు సీరియస్

**సికింద్రాబాద్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**

సిమ్మెంట్, కాంక్రీట్ కలిపి సరఫరా చేసే రెడిమిక్స్ వాహనం సోమవారం వేకువ జామున ముషీరాబాద్ చౌరస్తా వద్ద అదుపుతప్పి బీభత్సం సృష్టించింది. రెండు డీసీఎం వ్యాన్లతోపాటు పలు వాహనాలపై నుంచి దూసుకువెల్లి ఆగింది. బలంగా ఢీ కొట్టడంతో ఓ వాహనం ఎగిరి సమీపంలో ఉన్న పోలీస్ రక్షక్ వాహనంపై పడింది. ఈ ఘటనలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. తనిఖీలు చేసేందుకు కిందికి దిగిన రక్షక్ వాహన పోలీసులు ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. చిలకలగూడ సీఐ అనుదీప్, ఎస్ఐలు ఆంజనేయులు, జ్ఞానేశ్వర్‌లు తెలిపిన వివరాల ప్రకారం... బీహార్‌కు చెందిన మహ్మద్ అబుల్లా (27) సిద్ధిపేట జిల్లా ములుగు మండలం కొత్తూరు బండ మైలారం వద్ద నివసిస్తు డీసీఎం డ్రైవర్‌గా పనిచేసున్నాడు. ముషీరాబాద్ చౌరస్తా మెట్రోపిల్లర్ 1043 వద్ద డీసీఎం టైర్ పంక్చర్ కావడంతో యజమాని వరప్రసాద్‌కు ఫోన్ చేయగా, ఆయన మరో డీసీఎం వాహనంలో టైర్ తీసుకువచ్చాడు. గాంధీ ఆస్పత్రి ఎదుట డీసీఎం అడ్డా వద్దకు వెల్లి టైర్ మార్చేందుకు జాకీతోపాటు ఇద్దరు వర్కర్లు సామల అఖిల్, అహ్మద్‌ల సాయం కోరాడు. సోమవారం వేకువ జాము రెండున్నర గంటల సమయంలో రెండు వాహనాలను పక్కపక్కన నిలిపి టైర్ మారుస్తున్నారు. అదే సమయంలో రాంపల్లి నుంచి ఆర్టీసీ క్రాస్ రోడ్డు వైపు వెల్తున్న గ్లోబల్ రెడీమిక్స్ కంపెనీకి చెందిన రెడిమిక్స్ కంటైనర్ (టీఎస్08యుజీ 4353) అదుపుతప్పి వేగంగా వచ్చి డీసీఎం వాహనాలను ఢీకొట్టింది అంతటితో ఆగకుండా అక్కడ పార్కింగ్ చేసిన వాహనాలపై నుంచి దూసుకుపోయింది. టైరు మారుస్తున్న డీసీఎం డ్రైవర్ మహ్మద్ అబ్దుల్లా(27) స్పాట్‌లోనే మృతి చెందగా, డీసీఎం యజమాని వరప్రసాద్‌తోపాటు వర్కర్లు సామల అఖిల్, అహ్మద్‌లు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనస్థలానికి చేరుకుని పరిస్థితి సమీక్షించారు. మృతదేహాన్ని గాంధీ మార్చురీకి, క్షతగాత్రులను గాంధీ ఆస్పత్రికి అంబులెన్స్‌ల్లో తరలించారు. రెడిమిక్స్ డ్రైవర్ యూసఫ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డ్రైవర్ యూసఫ్ మద్యం సేవించలేదని, నిద్రమత్తే ప్రమాదానికి కారణమని పోలీసుల ప్రాథమికంగా నిర్ధారించారు. డీసీఎం యజమాని, క్షతగాత్రుడు వరప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని, ప్రమాదానికి కారణమైన రెడిమిక్స్ డ్రైవర్ యూసఫ్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని పోలీసులు తెలిపారు.

**ప్రమాదం నుంచి తప్పించుకున్న రక్షక్ పోలీసులు...**

ముషీరాబాద్ చౌరస్తా వద్ద జరిగిన ప్రమాదంలో రక్షక్ వాహన పోలీసులు తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. సోమవారం తెల్లవారుజామున రెండున్నర గంటల సమయంలో ఓ ఏఎస్ఐ, ఇద్దరు కానిస్టేబుళ్లు రక్షక్ వాహనంపై ముషీరాబాద్ చౌరస్తా వద్దకు వచ్చారు. రక్షక్‌ను ఓ పక్కన ఆపి వాహనాలు తనిఖీ కోసం కిందికు దిగారు. అదే సమయంలో రెడిమిక్స్ వాహనం డీసీఎం వాహనాలను ఢీకొట్టడంతో ఓ వాహనం ఎగిరి పార్కింగ్ చేసిన రక్షక్‌పై పడింది.

రక్షక్‌లో ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. దీంతో రక్షక్ పోలీసుల ప్రాణాలు దక్కాయి. రక్షక్ వాహనం దిగడం ఏమాత్రం ఆలస్యం అయినా వారి ప్రాణాలు కూడా గాలిలో కలిసిపోయేవి.

## విఠల్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



భారతీయ జీవిత బీమా సంస్థ దక్షణమధ్య జోనల్ మేనేజర్ పునీత్‌కుమార్‌ను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, డిసెంబరు 30 ప్రభాతవార్త:**

ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జాతీయ సలహాదారులు, ఆలిండియా సిఎల్‌ఐపి చైర్మన్, జాతీయ సలహాదారు కౌటికె విఠల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జీవిత బీమా సంస్థ దక్షణమధ్య జోనల్ పునీత్‌కుమార్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. ఇదే సభలో వెయ్యి మంది పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్ జి. మధుసూదన్, మార్కెటింగ్ మేనేజర్ త్రిపాటి, కౌటికె విఠల్ సతీమణి కావ్య, కుమారుడు ఆదిత్య, ఆవోపా హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి మడుపల్లి రవి గుప్తా, రేగొండ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. స్వర్ణగిరి వేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మాణకర్తలు మానేపల్లి మురళీకృష్ణ జన్మదినోత్సవం సందర్భంగా అభినందన సత్కార కార్యక్రమం కౌటికె విఠల్ ఆధ్వర్యంలో జరిగింది.



గండిపేట మండలం ఖానాపూర్ గ్రామంలో జరిగిన అయ్యప్ప స్వామి మహాపడి పూజలో పాల్గొన్న కాంటెస్టెడ్ బిజెపి ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి, శివరాజ్ యాదవ్ గురుస్వామి, మహేందర్‌రెడ్డి, మల్లేష్, శేఖర్, యాదిరెడ్డి, రాజు, శ్రీకాంత్, లడ్డూ యాదవ్, ధర్మయ్య, హేమంత్, శ్రీశైలం, రవి తదితరుల దృశ్యం.



నార్సింగిలో కన్నుల పండువగా సాగిన శ్రీనివాస్ గురుస్వామి 18.వ,మహాపడి పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు చేస్తున్న పిసిసి అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్ కోట వేణుగౌడ్, నాయకులు లంకల పాపిరెడ్డి, వినోద్, రాము, శ్రీనివాస్, రాజీవ్‌గాంధీ తదితరుల దృశ్యం

### రామక్రిష్ణకు ప్రజలే గుణపాఠం చెబుతారు : ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

**కంటోన్మెంట్, డిసెంబరు 30 ప్రభాతవార్త:**

కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ పదవిని కాపాడుకునేందుకు జూటా మాటలు, మోసపూరితంగా వ్యవహరిస్తున్న వ్యక్తి మాటలను నమ్మకూడదని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. సోమవారం పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి కంటోన్మెంట్ బోర్డు మెంబర్‌గా, ఉపాధ్యక్షునిగా, నామినేటెడ్ మెంబర్‌గా పనిచేస్తున్న రామక్రిష్ణ కల్లబొల్లి మాటలతో తన పదవిని కాపాడుకునేందుకు ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడడం సరైంది కాదన్నారు. గత ఎమ్మెల్యే అమాయకత్వాన్ని అసరా చేసుకొని తన ఇష్టానుసారంగా వ్యవహరించారన్నారు. తన హయాంలో కంటోన్మెంట్‌కు ఉచిత మంచినీరు సరఫర చేయించడంతో పాటు 5.9 ఎంజిడి నుంచి 6.9 ఎంజిడి వరకు నీటి సరఫరాను పెంచి కంటోన్మెంట్ బోర్డు ప్రజలకు సరిపడే విధంగా రోజు విడిచి రోజు మంచినీటిని సరఫరా చేసస్తున్నామన్నారు. కంటోన్మెంట్ బోర్డుకు కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన 900 కోట్ల బకాయిలను తీసుకు రాకుండా రాష్ట్ర ప్రభుత్వంపై బోర్డు మెంబర్ రామక్రిష్ణ అనుచిత వాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. ఇక ముందు రాష్ట్ర ప్రభుత్వాన్ని కానీ, సిఎంను కానీ, తనను కానీ విమర్శించే వాఖ్యలు చేస్తే కంటోన్మెంట్ ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. తన సీట్‌ను కాపాడుకునేందుకు గత 5 సంవత్సరాల ఉంచి బోర్డు ఎన్నికలు నిర్వహించకుండా ఎన్నికలు జరిగితే ఓడిపోతామన్న భయంతో ఎన్నికలు నిర్వహించ కుండా అడ్డుపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంకి రవిందర్, ఎస్.వెంకటేష్, చిర్రబోయిన సంతోష్ యాదవ్, విక్కీ, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**చార్మినార్, డిసెంబరు 30 ప్రభాతవార్త :** విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 31వ తేదీన పాతబస్తీలోని కులీకుతుబ్‌షా స్టేడియం ఫీడర్ పరిధిలో మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ,పెట్లాబుర్జు ఫీడర్ పరిధిలో 2 నుంచి సాయంత్రం 5 గంటలు వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు సిబిడి అధికారులు తెలిపారు.

## విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన పెరగాలి : నక్క యాదగిరి



విద్యుత్ పరికరాలను పరిశీలిస్తున్న నక్కాయాదగిరి, ఈసిరెడ్డి తదితరులు

**హైదరాబాద్, డిసెంబరు 30,ప్రభాతవార్త:**

విద్యుత్ ప్రమాదాల నివారణపై ప్రజలు, కాంట్రాక్టర్లలో అవగాహన పెరగాలని తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్స్ బోర్డు మాజీ సభ్యుడు నక్క యాదగిరి తెలిపారు. నాసిరకం విద్యుత్ పరికరాలు, తీగలతో ఎక్కువ ప్రమాదాలు తరుచూ జరుగుతున్నాయన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని పలు ఎలక్ట్రికల్ వస్తువుల తయారీ కంపెనీల్లో ట్రాన్స్ఫార్మర్లు, ఇతర వస్తువుల తయారీ, నాణ్యతను తెలంగాణ ఎలక్ట్రికల్ కాం ట్రాక్టర్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈసీ రెడ్డి, సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేటర్లో పెద్దఎత్తున భారీ భవనాలు, పెద్ద సంఖ్యలో కమర్షియల్ భవనాలు వస్తున్న నేపథ్యంలో ఆయా భవనాల్లో వినియోగించే విద్యుత్ తీగలనాణ్యత, ట్రాన్స్ఫార్మర్లు, అండర్ గ్రౌండ్ కేబులింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరముందన్నారు. గత రెండేళ్లుగా జరుగుతున్న అగ్నిప్రమాదాల్లో 60 శాతం ప్రమాదాలు నిర్లక్ష్యం కారణంగా జరిగితే 40 శాతం ప్రమాదాలు విద్యుత్ తీగలు, పరికరాల నాణ్యత లోపాలతో జరిగినట్లు ప్రాథమికంగా తేలిందన్నారు. బీఐఎస్ ప్రమాణాలతో తయారు చేసిన ఎలక్ట్రిక్ ఉపకరాణాలనే ప్రతి చోట వినియోగిం చాలన్నారు. కరెంట్‌తో నడిచే ప్రతి వస్తువు నాణ్యత పరిశీలించాలని, మార్కెట్లో తక్కువ ధరలకు వచ్చే వస్తువులు కొనుగోలు చేసి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని సూచించారు. లైసెన్స్ పొందిన కాంట్రాక్టర్లు, ఎలక్ట్రిషన్లతో మాత్రమే విద్యుత్ మరమ్మతు పనులు చేయించాలన్నారు. పరిశ్రమలతో పాటు కంపెనీలు, ఆఫీసులు, గృహాల్లో సైతం విద్యుత్ వైరింగ్, తీగల సామర్థం, ఎలక్ట్రికల్ వస్తువుల నాణ్యతను ప్రతి సంవత్సరం తనిఖీ చేయించుకుంటే ప్రమాదాలు నివారించుకునే వీలుంటుందన్నారు. కార్యక్రమంలో అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు మహేందర్, శ్రీనివాస్రెడ్డి, వేణుబాబులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వాలని డిప్యూటీ మేయర్‌కు వినతి



బండ్లగూడ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పి.రాజేందర్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న కాలనీ వాసులు

**నార్సింగి, డిసెంబర్ 30 ప్రభాతవార్త :**

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని ఒకటనో వార్డుకు చెందిన శ్రీనివాస్‌నగర్ కాలనీ, రంగారెడ్డి కాలనీలకు చెందిన ప్రజలు తమ కాలనీల్లో సీసీ రోడ్లు, భూగర్బ డ్రైనేజి పనుల కోసం నిధులు ఇవ్వాలని కోరుతూ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్‌రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ కార్పోరేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాల సమస్యల పరిష్కారానికి నావంతు పూర్తి సహకారం అందిస్తున్నానని తెలిపారు. ముఖ్యంగా ఒకటో వార్డుకు అత్యధిక నిధులు రావడం కోసం గత ఐదేళ్ల కాలంగా శక్తివంచన లేకుండా కృషి చేశానని వివరించారు. కార్పోరేటర్ నిధులతో పాటు అదనపు నిధులను కూడా పెద్ద ఎత్తున కేటాయించి వివిధ కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజి, వీధి దీపాలు, పార్కులు, స్మశాన వాటికల కోసం కోట్లాది రూపాయల నిధులు ఖర్చు చేశామని తెలిపారు. ఇంకా మిగిలిపోయిన కొన్ని పనులను కూడా ఈ నెల రోజుల వ్యవధిలో పూర్తి చేసేందుకు శక్తివంచన లేకుండా పని చేస్తానని డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి కాలనీ వాసులకు హామీనిచ్చారు. డిప్యూటీ మేయర్ స్పందన పట్ల కాలనీ వాసులు సంతోషంను వ్యక్తం చేశారు. ఆది నుంచి మా కాలనీల్లో అభివృద్ధికి సహకరిస్తూ వస్తున్నారని, ఇప్పుడు కూడా మా వినతికి స్పందిస్తున్నారని పేర్కొన్నారు.

### మహిళల ఆర్థిక బలోపేతానికి కృషి : కార్పొరేటర్



కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని సందర్శించిన కార్పొరేటర్ ఎ.పావని వినయ్

**చిక్కడపల్లి, డిసెంబరు 30 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్‌లోని మహిళా భవన్ లోనీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని సోమవారం స్థానిక కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ సందర్శించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ ప్యారడైజ్ సౌజన్యంతో తాము "నీవి చారిటబుల్ ట్రస్టు ద్వారా వెనుకబడిన పేద మహిళలకొరకు,వారి స్వయం ఉపాధి, ఆర్థిక బలోపేతానికి సహకరిస్తూ డివిజన్ లోని వి వి గిరి నగర్, చిక్కడపల్లి మహిళా భవన్ లలో పలు శిక్షణ తరగతులను ఏర్పాటు చేశామని,అందులో భాగంగా మహిళలకు ప్రాధాన్యత ఇచ్చే కుట్టు,మగ్గం వర్క్ లపై కొనసాగుతున్న శిక్షణ కేంద్రాన్ని సందర్శించి, వారికి కల్పిస్తున్న వసతులు,శిక్షణ తరగతుల పై వివరాలను తెలుసుకున్నారు. అవసరమున్న సముదాయాలపై తమకు వివరాలు తెలియచేయాలని,వాటిని సమకూర్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, టీచర్ లత పాల్గొన్నారు.

### కట్టమంచి రామలింగారెడ్డి సాహిత్య విద్యా రంగాలలో ప్రజ్ఞాశాలి : మధుసూదనాచారి



ప్రసంగిస్తున్న తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి

**చిక్కడపల్లి, డిసెంబరు 30 ప్రభాతవార్త:**

సిఆర్ గా ఖ్యాతి గాంచిన కట్టమంచి రామలింగారెడ్డి సాహిత్య విద్యా రంగాలలో ప్రజ్ఞాశాలి అని తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి అన్నారు. సోమవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గాన సభలోని కళా సుబ్బారావు కళావేదికపై గానసభ నిర్వహణలో జరుగుతున్న ఎందరో మహానుభావులు మధుర స్మృతుల పరంపర లో భాగంగా బహుముఖ ప్రజ్ఞాశాలి కట్టమంచి రామలింగారెడ్డి యాదిలో కార్యక్రమం అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిధిగా హాజరైన సిరికొండ మధుసూదనా చారి మాట్లాడుతూ కవిగా కట్టమంచి వారిది విశిష్టమైన శైలి అని, 19 ఏళ్ల వయసులోనే ఖండ కావ్యం 'ముసలమ్మ మరణం' రచించి నాటి సాహితీవేత్తల మన్నన అందుకున్నారని చెప్పారు. తన రచనల ద్వారా అన్ని తరాలకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. 1926 లో స్థాపించిన ఆంధ్ర విశ్వవిద్యాలయానికి తొలి వైస్ ఛాన్సులర్ గా నియమితులై వర్సిటీకి మంచి పేరు సంపాదించి పెట్టారని అన్నారు. కార్యక్రమంలో సాహితి వేత్త రఘుశ్రీ, మానస ఆర్ట్స్ థియేటర్స్ అధ్యక్షుడు బండారు పల్లి రామచంద్రమూర్తి, గానసభ ఉపాధ్యక్షురాలు కళా సుబ్బారావు మేధ తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా క్షమాపణ చెప్పాలి : సిపిఎం



నిరసన తెలుపుతున్న సిపిఐ నాయకులు

**నిజాంపేట్, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను అవమానపరచిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని సోమవారం సిపిఎం బాచుపల్లి మండల నాయకులు డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ బాచుపల్లి మండలం, మెయిన్ రోడ్ ప్రగతి నగర్ కమాన్ వద్ద సిపిఎం పార్టీ బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి బి వెంకటరామయ్య, మండల నాయకులు ఎం చంద్రశేఖర్, బాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌పై అమిత్ షా అహంకారపూరిత, అవమానకరంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కార్యకర్తలు జామీల్ సుధాకర్, మహేశ్వర్, ఆఫ్రోజ్, చారి, సల్వార్ బాబా, పద్మ, అఖ్లక్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నగరానికి చేరుకున్న దివ్యాంగుల యాత్ర



యాత్రలో పాల్గొన్న దివ్యాంగులు

**హైదరాబాద్, డిసెంబరు 30,ప్రభాతవార్త:**

దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో తీసుకు వెళ్లేందుకు దేశంలో కొనసాగుతున్న రైడ్ బై దివ్యంగ ఫర్ యాక్సిసబుల్ ఇండియా యాత్ర నగరానికి చేరుకుంది. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంగటి ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుధీర్ ధీర్, ఐడియా బైట్స్ సంస్థ ఎండి శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి మాట్లాడారు. ఆరువేల కిలోమీటర్లు ఈయాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇండియా గేట్ నుంచి ప్రారంభమైన యాత్ర తొమ్మిది రాష్ట్రాలలో ప్రయాణం ధనుష్ కోటికి చేరుకొని తిరుగు ప్రయాణం అయిందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు సాధారణ ప్రజలు కూడా దివ్యాంగుల సమస్యలను అర్థం వారికి చేయూతనివ్వాలని కోరారు. దేశవ్యాప్తంగా ఉన్నగా ఉన్న దివ్యాంగుల డిమాండ్లను పరిష్కరించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## రెడ్డి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సొసైటీ ప్రతినిధులు

**హైదరాబాద్, డిసెంబరు 30,ప్రభాతవార్త:**

అత్తాపూర్ సొసైటీకి సంబంధించిన రెడ్డి సంఘం 2025 క్యాలెండర్ ను సోమవారం అట్టహాసంగా ఆవిష్కరించారు. ఈమేరకు సోమవారం అత్తాపూర్ సొసైటీ రెడ్డి సంఘం కార్యాలయంలో 2025 క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో అత్తాపూర్ సొసైటీ అధ్యక్షులు గుమ్మడి భూపాల్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ మంగళారం గోవర్ధన్ రెడ్డి, ట్రెజరర్ పుల్లగుర్ల శ్రీకాంత్ రెడ్డి, బద్దం జీవిత్ రెడ్డి, మిద్దెల రాంరెడ్డి, బి రాజారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, పాశం మధుసూదన్ రెడ్డి, పి సుధాకర్ రెడ్డి, పి రాజశేఖర్ రెడ్డి, పన్నాల విరాజన్ రెడ్డి, బి జనార్దన్ రెడ్డి, సూర్య లక్ష్మణ్ రెడ్డి, గుమ్మడి శ్రీకాంత్ రెడ్డి, కొత్త కాపు చెన్నారెడ్డి, మేకల శ్యామ్ రెడ్డి, మిద్దెల శ్రీకాంత్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల రెడ్డి సామాజిక వర్గం నాయకులు శ్రేయోభిలాషులు సొసైటీ నాయకులకు అభినందనలు తెలియజేశారు. సొసైటీ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాల పట్ల ప్రశంసల వర్షం కురిపించారు.

### దూద్‌బౌలి డివిజన్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**చార్మినార్, డిసెంబరు 30 ప్రభాతవార్త :** దూద్‌బౌలి డివిజన్‌లో బహదూర్‌పుర నియోజకవర్గం కో ఆర్డినేటర్ బుర్రగళ్ళ కాలేబ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో పాల్గొన్న పాస్టర్ పి.ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు ఈ లోకంలో జన్మించడం ప్రజలందరికి మహా సంతోషకరమైన శుభవార్త అన్నారు. క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీధర్, ఐపిసీ నాయకులు పుష్పాంజలి, కొండలరావు, కాంగ్రెస్ నాయకులు ఘనీభాయి, పాస్టర్లు శామ్యూల్ దివాకర్, అబ్రహం, ప్రేమ్ కుమార్, సామ్యూల్, దేవి బాగ్ అంబేద్కర్ కమిటి నాయకులు సిరిఅన్న, వెంకటేష్, రాజ్‌పాల్, సురేష్, నాయకులు పద్మిని, సుధాకర్, దర్శన్, సంపత్:, పీటర్, నోయల్ డేవిడ్ పాల్గొన్నారు.

## కార్వాన్‌లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి
### -ఉస్మాన్ బిన్ మహమ్మద్ అల్ హజ్రీ


కాంగ్రెస్ పార్టీలోకి భారీ సంఖ్యలో చేరిన యువత.

**మెహిదీపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** కార్వాన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉస్మాన్ బిన్ మహమ్మద్ అల్ అజ్రి కోరారు. సోమవారం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో పలు బస్తీలు, కాలనీలలోని యువకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఉస్మాన్ బిన్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. అందుకే ప్రజలు, యువత కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరుతున్నారని తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. గుడిమల్కాపూర్ డివిజన్ నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో లక్ష్మణ్, శ్రీను, ఇమామ్, నరేష్, జబర్, ఎన్టీఆర్, రాజు, యాదగిరి యువకులు ఉన్నారు.

## నియంత్రించాల్సిన ప్రభుత్వమే ప్రోత్సహించటం దురదృష్టకరం
### టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న టీడీపీ నేతలు

**ముషీరాబాద్, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** మద్యంను నియంత్రించాల్సిన ప్రభుత్వమే అమ్మకాలను ప్రోత్సహిస్తూ టార్గెట్లు విధించటం దురదృష్టకరమని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ఆరోపించారు. సోమవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ చిత్రపటాలతో కూడిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఖజానా నింపుకోవటం కోసం ప్రజల ప్రాణాలను పట్టించుకోకుండా, ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసి, ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. మద్యం అమ్మకాలను విచ్చలవిడిగా ప్రోత్సహిస్తున్న ప్రభుత్వాన్ని మహిళా సంఘాలు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ఎండగట్టాలని పిలుపునిచ్చారు. పాలకులకు నిజంగా ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఉంటే వెంటనే మద్యం అమ్మకాలను నియంత్రించాలని, త్యాగాల తెలంగాణను తాగుబోతుల తెలంగాణ చేయవద్దని హితవు పలికారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పి.బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్, వెంకటేష్ చౌదరి, తడక వినోద్, భాను ప్రకాష్, సత్యనారాయణ, కిరణ్, శుక్రవేది పాల్గొన్నారు.

## జనవరి 7నుంచి నీల్‌కల్‌లో అయ్యప్పస్వాములకు అన్నదానం


బాస్ ఆధ్వర్యంలో బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**అఫ్జల్‌గంజ్, డిసెంబర్ 30ప్రభాతవార్త:** భాగ్యనగర్ అయ్యప్పసేవా సమితి ఆధ్వర్యంలో జనవరి 7నుంచి జనవరి 14వ తేది వరకు శబరిమలలోని నీలకల్ మార్గమధ్యంలో శబరికి వచ్చే అయ్యప్పస్వాములకు ప్రతిరోజు వేలాదిమందికి అల్పాహారం, అన్నదానం మంచినీరు పంపిణి చేయడం జరుగుతుందని భాగ్యనగర్ అయ్యప్పసేవా సమితి అధ్యక్షులు క్యాతం రాధాకృష్ణ గురుస్వామి, ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి రాకేష్‌గురుస్వామి, కోశాధికారి సి.ఎ.అనిల్ నాయక్‌లు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఉస్మాన్‌గంజ్‌లోని, బాస్ ప్రధాన కార్యాలయంలో శబరిమలై నిర్వహించే అన్నదానం, అల్పాహార కార్యక్రమాన్ని బ్రోచర్ అవిష్కరణను చేశారు. ఈసందర్బంగా వారుమాట్లాడుతూగత 16 సంవత్సరాలుగా నిరంతరం, శబరిమలైలోని నీలకల్లో ప్రతి రోజు వేలాది మంది అయ్యప్పభక్తులకు అన్నదానం ఆల్పహారం అందచేస్తామన్నారు. ఈబృహత్తర అన్నదాన కార్యక్రమానికి ఎవరైనా దాతలు, ఆర్ధిక, వస్తురూపేనా, సహాయ సహకారాలు అందించ వచ్చునన్నారు. కార్యక్రమంలో బాస్‌ప్రతినిధులు విజయ బాస్కర్ ,రోహిత్ ,కాటే పల్లి రాజేశ్వరరావు, విజయేందర్ రెడ్డి, జగదీష్, కళ్యాణ్, కృష్ణ, అశోక్, శ్రీనివాస్, వేణు, అయ్యప్పస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి : ఎమ్మెల్యే తలసాని


నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్ తదితరులు

**కంటోన్మెంట్, డిసెంబరు 30 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరి ఇంటి సుఖ సంతోషాలు నింపాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో జీవించాలని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ నేత మహేందర్ గౌడ్‌ల ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం మారేడ్‌పల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వెంకటేషన్‌రాజు, శైలేందర్, రమణ, అశోక్ రెడ్డి, వినోద్, శ్రీనివాస్, వెంకట్ పాల్గొన్నారు.

## అన్ని దానాల్లో కన్న అన్నదానం గొప్పది:జంపనప్రతాప్

**కంటోన్మెంట్, డిసెంబరు 30 ప్రభాతవార్త:** అన్నిదానాలో కన్న అన్నదానం గొప్పదని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. సోమావతి అమావాస్యను పురస్కరించుకొని సోమవారం 1వ వార్డు బాపూజీ నగర్‌లోని శ్రీ దేవి నల్లపోచమ్మ, జయనగర్ చౌరస్తాలోని నల్లపోచమ్మ ఆలయం, చిన్నతోకట్టలోని కట్టమైసమ్మ ఆలయాల్లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆలయాల్లో పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల్లో దేవుళ్లకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తే కష్టాలు తొలగిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాశ్ భాటియా, ఆలయ నిర్వాహకులు దుర్గయ్య, నర్సింహ్మ, రామారావ్, అజిత్, జాజుల క్రాంతి, శశిధర్ గౌడ్, రాము గౌడ్, జహంగీర్, సాయి, విట్టల్ పాల్గొన్నారు.

# వాడివేడిగా సాగిన కంటోన్మెంట్ బోర్డు పాలక మండలి సమావేశం
## -పలు అంశాలపై తీర్మాణం


కంటోన్మెంట్ బోర్డు పాలక మండలి సమావేశంలో ఎమ్మెల్యే శ్రీగణేష్, బ్రిగేడియర్ నంజుందేశ్వర, సిఈఓ మధుకర్ నాయక్, రామక్రిష్ణ తదితరులు

**కంటోన్మెంట్, డిసెంబరు 30 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం, నీటి సరఫరా, రోడ్ల మరమ్మత్తులు, బిల్డింగ్ అనుమతులు తదితర అంశాలపై కంటోన్మెంట్ బోర్డు పాలక మండలి తీర్మాణించారు. బోర్డు అధ్యక్షుడు, బ్రిగేడియర్ ఎన్వీ. నంజుదీశ్వర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఈఓ మధుకర్ నాయక్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్, నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణల సమక్షంలో ఎజెండాలో ఉన్న తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం, విస్తరణ అంశాలపై హెచ్ఎండిఏ ఉన్నతాధికారులపై చర్చించారు. ఎమ్మెల్యే శ్రీగణేష్ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలపై ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం పనులపై సమర్థిస్తుండగా అందు బిన్నంగా బోర్డు మెంబర్ రామక్రిష్ణ వ్యతిరేకంగా చర్చించారు. జంట నగరాల్లో ఎక్కడా లేని విధంగా 200 చదరపు మీటర్ల వెడల్పుతో పనులు చేపట్టలేదని కేవలం కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని కారిడార్ల నిర్మాణంపై ఈ నిర్ణయం తీసుకోవడం కఠినాత్మకమైన నిర్ణయమన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయంపై పునరాలోచించాలన్నారు. ప్రజల అభిప్రాయాలను, రోడ్డు వెడల్పులో నష్టపోతున్న బాధితుల నిర్ణయాలను పరిగణలోకి తీసుకొని విస్తరణ పనులు చేపట్టాలన్నారు. ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ ఎలివేటెడ్ కారిడార్ల నిర్మానం భవిష్యత్తు తరాలకు ఈ విస్తరణ చాలా ఉపయోగపడుతుందని, ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై సంపూర్ణ మద్దతు తెలిపారు. కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని మంచినీటి సరఫరాను హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్సుకు అప్పగించాలన్నారు. కంటోన్మెంట్ నీటి బకాయిలు, లీజ్ బంగ్లాలపై చర్చించారు. మహేంద్రహిల్స్‌లోని బాలరాయి ఎసోసైటీ కాలనీలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్చించారు. కంటోన్మెంట్‌లో రోడ్ల నిర్మాణాలు, మరమ్మత్తులపై రసవత్తంగా చర్చించారు. రోడ్లు నిర్మించాలని ఎజెండాలో పొందుపర్చగా అందుకు విరుద్ధంగా ఎమ్మెల్యే అభ్యంతరం తెలుపుతూ పెద్ద పెద్ద సమస్యలు పరిష్కరించాలని కోరారు. దీంతో బోర్డు మెంబర్ రామక్రిష్ణ అభ్యంతరం తెలుపుతూ కొత్త రోడ్లు నిర్మించాలని కోరాలి కానీ, అభ్యంతరం తెలుపడం హస్యస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సిఈఓ పల్లవి విజయ్ వనీ, డిప్యూ టీ సిఈఓ విజయ్ కుమార్ బాలన్ నాయర్, వివిధ విభాగాల సూపరిండెంట్లు ఎం.దేవేందర్, రాజ్‌కుమార్, హనీ, సి. హెచ్.ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు నిర్వహించాలి : జేఏసి


కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు నిర్వహించాలని బ్రిగేడియర్ నంజుండేశ్వర, ఎమ్మెల్యే శ్రీగణేష్‌లకు వినతిపత్రం అందజేస్తున్న జేఏసి ప్రతినిధులు తేలుకుంట సతీష్ గుప్త తదితరులు

**కంటోన్మెంట్, డిసెంబరు 30 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు గత 5 సంవత్సరాల నుంచి నిర్వహించడం లేదని, తక్షణమే బోర్డు ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ కంటోన్మెంట్ బోర్డు జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసి) ప్రతినిధులు సోమవారం బోర్డు అధ్యక్షుడు, బ్రిగేడియర్ నంజుండేశ్వర, ఎమ్మెల్యే శ్రీగణేష్‌లకు వినతిపత్రం అందజేశారు. 2015 జనవరి 11న బోర్డు ఎన్నికలు జరిగాయి. 2020 జనవరిలో వారి కాల పరిమితి ముగియగా గత 5 సంవత్సరాల నుంచి బోర్డు ఎన్నికలు నిర్వహించకపోవడంతో రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించినట్లు అవుతుందని ఆయన దృష్టికి తెచ్చారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి బోర్డు ఎన్నికలు నిర్వహించాలని వారి దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్ర మంలో జేఏసి కన్వీనర్ తేలుకుంట సతీష్ గుప్త, ప్రతినిధులు జయ్ ప్రకాశ్, శ్యాంసన్ రాజు, బి.ఎన్.శ్రీనివాస్, బొట్టు ప్రభాకర్, నాగినేని సరిత, రంగ రవిందర్ గుప్త, ఉత్తరయ్య, ఎం.డి. యాసీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభివృద్ధి పనులను అడ్డుకోవడం సరైంది కాదు : రామక్రిష్ణ


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బోర్డుమెంబర్ రామక్రిష్ణ తదితరులు

**కంటోన్మెంట్, డిసెంబరు 30 ప్రభాతవార్త:** రాజకీయ జీవితంలో ప్రజా ప్రతినిధులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారు కానీ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బోర్డు పాలక మండలి సమావేశంలో నూతన రోడ్ల నిర్మాణా పనులు మరమ్మత్తులు వద్దని చెప్పడం హస్యస్పదంగా ఉందని బోర్డు నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి తీర్చే వాడే నాయకుడని, అబివృద్ధి పనులు, రోడ్ల మరమ్మత్తులు నిలిపి వేయాలని చెప్పడం సరైంది కాదన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీ, రాష్ట్రం రేవంత్ రెడ్డి, కంటోన్మెంట్‌లో ఎమ్మెల్యే ముగ్గురు ప్రజా సమస్యల పట్ల అవగాహన లేక విమర్శలు చేయడం సరైంది కాదన్నారు.

## జనవరి 1 వద్దు... ఉగాది ముద్దు


గాయత్రినగర్ చౌరస్తాలో ప్లే కార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న బిజెపి నాయకులు

**యూసుఫ్‌గూడ, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ గాంధీనగర్ గాంధీ విగ్రహం వద్ద సీనియర్ బిజెపి నాయకులు నార్లపురం శ్రీనువాస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. జనవరి 1 వద్దు ఉగాది ముద్దు అంటూ నినాధాలతో ప్లే కార్డులతో ప్రదర్శన నిర్వహించారు. తెలుగు వారి సాంప్రదాయం ప్రకారం ఉగాది పండుగను కొత్త సంవత్సరంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ ముదిరాజ్, వెంకటరామ్‌రెడ్డి, ఆంజనేయులు, దామోదర్ నేత, నాగరాజు గౌడ్, కృష్ణ, కుమార్‌గుప్త, పాల్గొన్నారు.

## సిగరేట్ తాగుతూ మేడపై నుండి జారిపడి మృతి

**కుత్బుల్లాపూర్, డిసెంబరు 30 ప్రభాతవార్త** మేడపైకి వెళ్లి సిగరేట్ తాగే అలవాటు గల ఓ వ్యక్తి యధాతథంగా సిగరేట్ తాగుతూ ప్రమాదవశాత్తు పెంట్‌హౌస్‌పై నుండి పడి మృతిచెందిన సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎస్.ఆర్.నాయక్‌నగర్‌లో చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం ప్రకాశం జిల్లా కనకమెట్ల మండలం సిద్దవరానికి చెందిన చిన్నరామయ్య కొనేళ్లక్రితం తన ఇద్దరు కుమారులు, ఓ కుమారైతో వచ్చి ఎస్ఆర్.నాయక్‌నగర్‌లో నివాసముంటూ జీడిమెట్లలోని ఓ ఫ్యాబ్రికేషన్ కంపెనీలో పనిచేస్తు ఎస్.ఆర్.నాయక్‌నగర్‌లో నివాసముంటున్నాడు. ఆదివారం రాత్రి మేడపై పెంట్‌హౌస్ పైకివెళ్లి తిరిగిరాలేదు. కుటుంబసభ్యులు కంపెనీలో డ్యూటీ కేమైనా వెళ్లిఉంటాడనుకుని పడుకున్నారు. తెల్లవారు సోమవారం వాచ్‌మెన్ ఇంటితలుపులు కొట్టి చిన్నరామయ్య బార్య విజయక్మికి భర్త చనిపోయిన విషయం తెలపగా వెంటనే కుటుంబ సభ్యులతో కలిసి జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. జీడిమెట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేశ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన


పనులకు శంకుస్థాపన చేస్తున్న వైస్‌చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్ నవితా శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

**దుండిగల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:** దుండిగల్ పురపాలిక సంఘం పరిధి 10వ వార్డులోని లాల్‌బహదూర్‌నగర్‌లో రూ.25లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సిసిరోడ్డు పనులను సోమవారం స్థానిక కౌన్సిలర్ నవిత శ్రీనివాస్‌రెడ్డితో కలిసి వైస్‌చైర్మన్ పద్మారావు శంకుస్థాపన చేశారు. ఈసందర్బంగా మాట్లాడుతూ ప్రజావసరాలకు అనుగుణంగా మౌళిక వసతులకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ది పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, రాముగౌడ్, సాయియాదవ్, గోపాల్‌రెడ్డి, కాలనీవాసులు నిరంజన్, లోకేష్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

**దుండిగల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:** దుండిగల్ పురపాలిక సంఘం పరిధి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటానని, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిచేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రాముగౌడ్, డివిజన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## 'భాగ్యనగరంలో భాస్కరుడు' 'తీరం చేరని కెరటాలు' గ్రంథాలవిష్కరణ


గ్రంథాలను ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ ఎం.కోదండరామ్

**సైఫాబాద్, డిసెంబరు 30 ప్రభాతవార్త:** డా.చిలుక భాస్కర్ పదవీ విరమణ సందర్భంగా ఆయన రచించిన 'భాగ్యనగరంలో భ్కారుడు' అభినందన సంచిక, 'తీరం చేరని కెరటాలు' (కవితా సంపుటి) గ్రంథాల ఆవిష్కరణ మహాసభ సోమవారం సాయంత్రం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. చిలుక బ్రదర్స్ కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రంథాలను రాష్ట్ర శాసన మండలి సభ్యుడు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవిత సత్యాన్ని ఎత్తిచూపడమే కవిత్వమని, ఇప్పుటి జీవితం విస్తృతం అయితే కవిత్యం రాయడానికి అవకాశం లభిస్తుందని చిలుక భాస్కర్‌నుద్దేశించి చెప్పారు. ఎంతో కష్టపడి భాస్కర్ ఈ స్థాయికి ఎదిగారని, తెలుగులో సాధారణమైన పదాలతో భాషపైన పట్టు సాధించారని తెలిపారు. భాస్కర్ కోవిడ్ సమయంలో రాసిన కవితలు చాలా బాగున్నాయని ఆయన కొనియాడారు. ఈ సభకు తెలంగాణ విశ్వవిద్యాలయం సీనియర్ ప్రొఫెసర్ గుండె డప్పు కనకయ్య అధ్యక్షత వహించగా, సభలో అంబేద్కర్ యువజన సమాఖ్య చైర్మన్ రాపోలు రాములు, హైదరాబాద్ డిఇఓ రోహిణి, డా.మంథని శంకర్, దాస్యం సేనాధిపతి, డా.ఎస్.విజయ్‌భాస్కర్, చిలక భాస్కర్, సంజీవరావు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..

**నిజాంపేట్, డిసెంబర్ 30, ప్రభాతవార్త** ప్రశాంతిహిల్స్ సబ్ స్టేషన్ నుండి 11కేవీ కొత్త శ్రీనివాస్ కాలనీ ఫీడర్‌లో నేడు ఉదయం 11గంటల నుండి 2 గంటల వరకు శ్రీనివాస కాలనీలో విద్యుత్ సరఫరా ఉండదని నిజాంపేట్ ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు. బౌరంపేట్ సబ్‌స్టేషన్ నుండి నేడు ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు 33కేవీ ఎంఎస్ఎం ఫీడర్‌లో, 11కేవీ సాయినగర్ ఫీడర్‌లో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ఆర్‌జికె, సాయినగర్, వివిఎస్ఆర్ కళాశాల ప్రాంతాలలో విద్యుత్ ఉండదని బాచుపల్లి ఏఈ తెలిపారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**సికింద్రాబాద్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:** వారసిగూడ లోని సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటైన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సెంట్రింగ్ యూనియన్ కార్యాలయంలో సీతాఫల్‌మండి డివిజన్‌కార్పొరేటర్ డాక్టర్ సామలహేమ ఆవిష్కరించారు ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధిలో సెంట్రింగ్ కార్మికుల సేవలు అభినందనీయమని అన్నారు

# ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అవార్డులు ప్రదానం


విద్యార్థులకు అవార్డులను అందచేస్తున్న దృశ్యం

**బేగంబజార్, డిసెంబర్ 30ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కురుమలు, విద్యారంగంలో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అప్పుడే రాజకీయంగా గుర్తింపు లభిస్తుందని తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు, ఎమ్మెల్సీ యెగ్గేమల్లేశం అన్నారు. ముస్లింజంగ్‌పూల్‌లోని రాష్ట్ర కురుమ సంఘం భవనంలో రాష్ట్ర కురుమ స్కిల్ ఎడ్యుకేషన్ కమిటి, చైర్మన్, వెంకటేశ్వర్, గీతాగోటి నేతృత్వంలో ఎస్.ఎస్.సి నుండి పిజి మెడికల్‌వరకు వివిధ విభాగాల్లో అత్యధిక మార్కులతో ప్రతిభ కనబర్చిన మెరిట్ విద్యార్థులకు, మెరిట్ అవార్డు, నగదుపురస్కాలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, విద్యకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి, తాము కన్న కలలు సహకారం చేసే దిశగా ముందుకు సాగాలన్నారు. వివిధ విభాగాలల్లో మెరిట్‌ని సాధించిన విద్యార్థులను ప్రోత్సాహించేందుకుగాను ఈ అవార్డుల ప్రధానం చేయడం జరిగిందన్నారు. మాన్సురాబాద్‌లోనిపాఠశాల కొనసాగుతుందన్నారు. త్వరలో కోకాపేట్‌లో కూడా ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేసుకుని పేద విద్యార్థులకు సీట్లను కేటాయించే విధంగా తమ వంతు కృషి చేస్తామన్నారు. చైర్మన్ గీతా కోటి మాట్లాడుతూకురుమ స్కిల్ ఎడ్యుకేషన్ కమిటీ, ప్రతినిధుల సహకారంతోనే ఈకార్యక్రమాన్ని విజయవంతంగా చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రెక్కల మురళీధర్, కోశాధికారి చిగుమల్ల రాఘవేందర్, గౌరవ సలహాదారులు కట్ట మల్లేశం, దేవర కృపాకర్, సి.కిషోర్, చిందం విక్రమ్, మందుల నవీన్, ఏ.సాయికాంత్, కాలే అమర్ నాథ్, అరుణ్ కుమార్‌లతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అవకాశం కల్పిస్తే ప్రతి ఒక్కరూ తమ కళల్లో రాణిస్తారు : జస్టిస్ శేషశయనరెడ్డి


సన్మానిత కళాకారులతో జస్టిస్ శేషశయనరెడ్డి, న్యాయవాది విజయకుమార్, సంధ్యారాణి, అంబుబాబు, భవాని తదితర అతిథులు

**రవీంద్రభారతి, డిసెంబరు 30 ప్రభాతవార్త :** నూతన సంవత్సరం 2025 వేడుకలు రెండురోజుల ముందుగానే కళాప్రదర్శనలతో ఆహ్వానించడం అభినందనీయమని, అవకాశం, అభిరుచి కల్పిస్తే ప్రతీఒక్కరూ తమ తమ కళల్లో గొప్పగా రాణిస్తారని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ శేషశయనరెడ్డి అన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం అందుకు కారణమై పిల్లలు సంగీత నృత్య సాహిత్య ఇత్యాధి కళల్లో సాధికారతను సాధిస్తారని, తద్వారా మన సంస్కృతి వెల్లివిరుస్తుందని స్పష్టం చేశారు. అలాగే ప్రతీ ఒక్కరూ గడచిన సంవత్సరంలో చేసిన పనులను ఒకసారి మననం చేసుకోవాలి, జీవితంలోంచి ఒక సంవత్సరం వెళ్లిపోయిందని తెలుసుకోవాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర వేడుకలు రవీంద్రభారతిలోని సమావేశమందిరంలో ఆనందోత్సాహాలతో ఘనంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జస్టిస్ శేషశయనరెడ్డి ఆత్మీయ అతిథులు డా. అంజుబాబు, డా. పి.బి.విజయకుమార్, డా. ఇ.భవాని, పద్మజ, ధనలక్ష్మి, సంస్థ వ్యవస్థాపకురాలు పాలపర్తి సంధ్యారాణి తదితరులతో కలిసి ఈనాటి కళాప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారులను ఘనంగా సత్కరించి శుభాశీసులందజేసి అందరికీ ఆంగ్ల నూతన సంవత్సరం 2025 శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ హైకోర్టు న్యాయవాది విజయకుమార్ మాట్లాడుతూ తనకు చిన్నతనం నుండి కళలంటే ఎంతో మక్కువని, అలనాటి ఆణిముత్యాల్లాంటి పాత పాటల్లో అద్భుతమైన సాహిత్యం, మంచి సందేశం, ఆహ్లాదాన్ని, మానసిక ఉల్లాసాన్ని, చైతన్యాన్ని కలిగిస్తాయని, అందుకే పాతపాటలు ఎప్పటికీ అజరామరమంటూ వివిధ అంశాలపై కళాకారుల నృత్యాలను, వారిని ఎంతగానో అభినందించారు.

## జనవరి 1, 10న వైకుంఠ ఏకాదశి .. టిటిడి శ్రీవారి దేవాలయంలో విస్తృత ఏర్పాట్లు


సమావేశంలో మాట్లాడుతున్న రమేష్, చిత్రంలో సత్యనారాయణ, శ్రీనివాస్‌ప్రభు

**సైఫాబాద్, డిసెంబరు 30 ప్రభాతవార్త:** హిమాయత్ నగరలోని బాలాజీ భవన్, తిరుమల తిరుపతి దేవస్థానములు (టిటిడి) శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో నూతన సంవత్సరాన్ని, వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం ఏలాంటి అసౌకార్యలు కలగకుండా విస్తృతమైన ఏర్పాటు చేస్తున్నామని టిటిడి తెలిపింది. ఈ మేరకు సోమవారం శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిటిడి డిఇఓ రమేష్, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌ప్రభు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఎఇఓ సత్యనారాయణ మాట్లాడుతూ నూతన సంవత్సరం, వైకుంఠ ఏకదశిని పురస్కరించుకుని ప్రతి ఏడాది వేలాది మంది భక్తులు శ్రీవారిని దర్శించుకునేందుకు దేవాలయంకు రావడం జరుగుతున్నదని, అలాగే ఈ ఏడాది కూడా వేలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఏర్పాట్లు పెద్ద ఎత్తున చేస్తున్నామని చెప్పారు. నూతన సంవత్సరం–2025 జనవరి 1వ తేదీ తెల్లవారు ఝూమున 4 గంటలకు దేవాలయంలో శ్రీవారికి తిరుప్పలిడ్చి, తిరుప్పావై సేవ, తోమాల సేవ, సహస్రనామార్చన ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12.15 గంటల వరకు భక్తులు శ్రీవారి దర్శనం, 7 గంటల నుంచి 8 వరకు ఉత్తరాషాడ అభిషేకం (ఏకాంత సేవ), మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 6 గంటల వరకు సర్వదర్శనం, రాత్రికి శుద్ధి, ఏకాంత సేవ కొనసాగుతాయని వివరించారు.
10న వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారం ద్వారా శ్రీవారి దర్శనం, 11న కూడా అలాగే వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని 10వ తేదీ తెల్లవారు ఝూమున 12.05 నుంచి స్వామివారికి తిరుప్పవైలిడ్చి (ఏకాంతం) అనంతరం తిరుప్పవై సేవ కలం, అభిషేకం, శుద్ధి, అలంకారం, తోమాల సేవలు జరుగుతాయని, శ్రీవారి సర్వదర్శనం ఉత్తర ద్వారం ద్వారా దర్శనం , రాత్రికి శుద్ధి, ఏకాంత సేవ జరుగుతాయని వారు తెలిపారు. భక్తుల కోసం దాతల నుంచి బదాంపాలు, మంచి నీరు, అన్నప్రసాద వితరణ జరుగుతుందని, పోలీసులు బందోబస్తు నిర్వహిస్తారని, తమ వాలంటీర్లు, శ్రీవారి సేవకులు, ఉద్యోగులు సేవలు అందిస్తారని, భక్తులు కూడా పూర్తిగా సహకరించి శ్రీవారి కృపకు పాత్రులు కావాలని వారు విజ్ఞప్తి చేశారు. అలాగే తిరుమల నుంచి వచ్చిన శ్రీవారి లడ్డూ ప్రసాదం విక్రయం కూడా కొనసాగుతుందన్నారు. ధర్మ ప్రచార పరిషత్ కూడా అధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమాలన్ని జూబ్లీహిల్స్ శ్రీవెంకటేశ్వరస్వామి దేవాయంలో కూడా జరుగుతాయని వారు తెలిపారు. ఈ సమావేశంలో టిటిడి ఉద్యోగులు హరికృష్ణ, మణికంత, లక్ష్మిపతి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సహాయం చేసినప్పుడే నిజమైన తృప్తి

**యూసుఫ్‌గూడ, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** తమకు ఉన్నదానిలో కొంత పేదలకు సహాయం అందజేసిన పుడే జీవితంలో నిజమైన తృప్తి లభిస్తుందని లయన్స్ క్లబ్ బంజారహిల్స్ మాజీ అధ్యక్షులు కెల్ల వెంకటరావు అన్నారు. గత కొంత కాలంగా బ్లడ్ కాన్సర్‌తో బాధ పడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ వ్యక్తికి తమ సొంత ఖర్చులతో కెల్ల వెంకటరావు అతని కుమారుడు హిమ్మాని సాయి నాయుడు కెల్లతో కలిసి రూ. 30వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కాన్సర్‌తో బాధపడుతున్న వ్యక్తికి దాదాపు రూ.50లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలుపగా దాతలుతమ వంతుగా ఆర్థిక సహాయం అందజేసి అతని ప్రాణాలు కాపాడాలని కోరారు.

## మంచి సాహిత్యం తపన ఉంటేనే వస్తాయి

**చిక్కడపల్లి, డిసెంబరు 30 ప్రభాతవార్త:** మంచి సాహిత్యం తపన వుంటేనే వస్తాయి అని నేటి నిజం పత్రిక సంపాదకుడు బైస దేవదాసు అన్నారు. సోమవారం రాత్రి చిక్కడపల్లి త్యాగరాయ గానసభ లోని కళా లలిత కళా వేదిక పై వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా నిర్వహణలో నెల నెల తెలుగు వెన్నెల కార్యక్రమాల్లో భాగంగా ఖతార్ లోని దోహ లో స్థిరపడిన తెలుగు రచయిత్రి డాక్టర్ వెంకట మాధవీలత జిలుగు రచించిన 'లలితా వల్లరి' కవితా సంపుటి 'లలితా మాధవీయం పద్య శతకం' ఆవిష్కరణ సభ వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా దేవదాసు పాల్గొని సంపుటి లను ఆవిష్కరించి మాట్లాడారు దేశాంతరాన వున్నప్పటికీ మాధవి తెలుగు అక్షరం పై ప్రేమ తపన తో కవితలు, పద్యాలు రాశారని అన్నారు. ప్రతి కవితా హృదయ స్పందన కనిపిస్తోందని వివరించారు.


తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
డివిజన్-14, GHMC

నిట్ నెం: 47/E.E.14/GHMC/2024-25 తేది: 30.12.2024
పనిపేరు : GHMC, KZ డివిజన్-14 క్రింద వివిధ పనులు. అంచనా మొత్తం/ECV (రూ.లక్షల్లో) : 269.89. బిడ్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీ సమయం : 04.01.2025 ఉ.11.00గం. 13.01.2025 ఉ.11.00గం. అధికారి పేరు చిరునామా : ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-14, GHMC, 5వ అంతస్తు, అబిడ్స్ పార్కింగ్ కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్: www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-14, GHMC.
DIPR.NO. 8478-PP/CL/ADVT/1/2024-25 తేదీ: 30.12.2024

**IN THE COURT OF THE HON'BLE II ADDL. SENIOR CIVIL JUDGE, MEDCHAL- MALKAJGIRI DISTRICT, AT: KUSHAIGUDA, O.S.NO. 118 OF 2024**
BETWEEN:
**SRI PALADHI PARAMESHWAR AND OTHERS ...PLAINTIFFS**
AND
**M/S NEW PARINAYAM GRAND, REP BY ITS PROPRIETOR, & ANOTHER ...DEFENDANTS**
TO
**1. M/S NEW PARINAYAM GRAND,** REP BY ITS PROPRIETOR, SRI G. CHANDRASEKHAR S/O G. RAM REDDY, R/O FLAT NO.103, ORCHID 'C' BLOCK, ARK HOMES, RAILWAY EMPLOYEES COLONY, BOLLARAM, HYDERABAD
**2. SRI TALARI CHANDRASEKHAR,** S/O T. ANJAIAH AGED ABOUT 48 YEARS, OCC: BUSINESS, R/o. H.No. 6-6-269/99, ARUN JYOTHI COLONY, GANDHINAGAR, NEAR BHARATH GAS GODOWN, GANDHINAGAR, SUCUNDERABAD - 500 080.
**(THE DEFENDANT NO.1 AND 2)**
Whereas the above named plaintiffs have filed the above suit for eviction and recovery of arrears of rents against the defendants in respect of suit schedule property. The Hon'ble court posted the matter on **09-01-2025** for your appearance.
Therefore you are hereby requested to appear before the Hon'ble II Additional Senior Civil Judge, Medchal-Malkajgiri District, at Kushaiguda on **09-01-2025 at 10-30 A.M.,** either in person or through counsel duly instructed. Otherwise, the matter will be heard and decided ex-parte in your absence.
(By order of the court)
**V. RANGA REDDY**
**R. BHAVANARUSHI**
**CH. ARJUNA**
**Advocates**
H.No.11-8-148 (Plot No.33 & 34)
Vikas Nagar Colony,
Saroornagar, Hyderabad 35.
**Ph. 9848079418, 9908220148**
**(Counsel for the Plaintiffs)**

**PUBLIC NOTICE**
It is hereby informed to all the General Public that my client **CHAKILAM SHAILAJA,** W/o Chakilam Kalyana Chakravarthy had lost Original Registered Sale Deed, Dated 04.08.2006 bearing Document No. 5120/2006 at Saroornagar, in respect of Shop No.24, Ground Floor of Sreemaan Rama Towers in H.No.3-9 and in part of Sy.Nos.92 & 93, admeasuring 276 sft including common area along with undivided share of land admeasuring 8 sq.yds out of 2387 sq.yds, situated at Gaddiannaram Village, Saroornagar Mandal, Ranga Reddy District and bounded on North: Shop No.23, South: Shop No.25, East: Ramp to Cellar, West: Passage while travelling in bike from Kothapet Market to Saroornagar.
If any person or persons finds the said Original Registered Sale Deed, Dated 04.08.2006 bearing Document No. 5120/2006, the same may be handed over to the undersigned as a law abiding citizen. Further, the above said original document shall not be abused or misused or otherwise utilized by unauthorized person. If any unauthorized person makes misuse of it, the same shall not bind on my client.
Hence this Public Notice.
**Sd/- KOTAGIRI SREEDHAR**
**Advocate**
D.No.9-33/25,
1st Floor, Lingala Complex,
Beside Megha Theatre,
Dilsukhnagar,
Ranga Reddy District-60.
**Phone: 9849045622**

**IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE, R.R. COURT AT: HAYATHNAGAR O.S.NO. 955 OF 2024**
BETWEEN:
**Maddi Anitha and others ...Plaintiffs**
AND
**K. Vijaya Bhaskar Reddy and all concerned ...Defendants**
To
**1. K. Vijaya Bhaskar Reddy,** S/o. Late Narsimha Reddy, Aged about 42 years, Occ: Business, R/o. H.No.1-50, Kurmalguda Village. Balapur Mandal. R.R. District.
**2. All concerned ...Defendants**
**NOTICE**
To
**All concerned**
That the plaintiffs filed the above suit for Declaration to declare the plaintiffs are the legal heirs of Late Maddi Ravindar Reddy died on 20-07-2022 and to declare the plaintiffs are the owners and possessors of the open Plot No.223, admeasuring 216 Sq.yds, in Sy.No.172 part, 174 part and 175 part, situated at Kohada village and Grampanchayath, Hayathnagar mandal, Rangareddy district, registered at SRO, Pedda Amberpet and bounded by : NORTH: Plot No.224, SOUTH: 25' Wide Road, EAST: Plot No.222 and WEST: Plot No.226 and successors of deceased late Maddi Ravindar Reddy died on 20-07-2022 against the defendants and the above case is posted on **27-01-2025 at 10:30 A.M.** That if any person or persons having any objection or claim, they may appear either in person or through an advocate on 27-01-2025 at 10:30 AM failing which the matter will be decided basing on the documents available on records.
(By order of the court)
**K. SADA SIVA REDDY, Advocate**
**Off :** 17-1-386/SN/9, S.N. Reddy Nagar, Saidabad. Hyderabad
**Cell : 9848996050**

## లయోల మోడల్ హైస్కూల్‌లో ఘనంగా మాథ్స్ డే



**వనస్థలిపురం డిసెంబరు.30.ప్రభాతవార్త :** వనస్థలిపురం లో గల లయోల మోడల్ హైస్కూల్ లో గణిత పితామహుడు సర్ రామానుజన్ జయంతి వేడుకలలో భాగంగా సోమవారం మాథ్స్ డే నిర్వహించారు. సుమారు 200 మంది 7 వ తరగతి నుండి 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులు పాల్గొని వివిధ అంశాల ను ప్రదర్శించారు. ఇందులో టైప్స్ ఆఫ్ ఏంజెల్స్,ఏరియా ఆఫ్ సర్కిల్, టైప్స్ ఆఫ్ డ్రాప్స్,ప్రాబబిలిటీ, డేటా హ్యాండ్లింగ్,3డి ,టైప్స్ పొలిగాన్స్ తదితర అంశాలు పలువురిని ఆకట్టుకున్నాయి. మాథ్స్ ఫెయిర్ లో పాల్గొన్న విద్యార్థుల కు లయోల విద్యాసం స్థల చైర్మన్ రంగినేని వెంకట్రావు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వసంత, ఇంచార్జి రంగినేని శ్రీనివాస్,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమం కోసం కృషి : డైరెక్టర్ కిషన్ సింగ్



డైరెక్టర్ కిషన్ సింగ్ ని సన్మానిస్తున్న నాయకులు కార్యకర్తలు

**మలక్ పేట ,డిసెంబర్ 30, ప్రభాతవార్త :** రైతులకు ఎల్లవేళ లా అందుబాటులో ఉండి వారి సంక్షేమం కోసం కృషి చేస్తామని హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిషన్ సింగ్ పేర్కొన్నారు. నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమితులైన కిషన్ సింగ్ ను చాదర్ ఘాట్ లో జరిగిన కార్యక్రమంలో అఖిల భారత్ వాల్మీకి మహాసభ అసోసియేషన్ ప్రతినిధులు, నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రైతులకు మెరుగైన గిట్టుబాటు ధరలు అందించడానికి కృషి చేస్తామని తెలిపారు. నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని మార్కెట్లను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆధునికరించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు కిషన్ లాల్ ,దీపక్, బాబులాల్, సి. అశోక్, డి.కిషన్, అశోక్ పప్పు తదితరులు పాల్గొన్నారు.

## ఉమార్ ఖాన్ గూడ బూత్ కమిటీ ఎన్నిక



**తుర్కయంజాల్ డిసెంబర్ 30 ,ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఉమన్ ఖాన్ గూడా బూత్ అధ్యక్షులను ఎన్నుకు న్నారు. 208 అధ్యక్షులుగా నల్ల బాల్ రెడ్డి, 209 నల్ల మల్లారెడ్డి, 210 తూళ్ళ శివ గౌడ్ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవ డం జరిగింది. అదేవిధంగా ఎన్నికల పర్యవేక్షకులుగా యంజాల్ శ్రీనివాస్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు కందాల బలదవే రెడ్డి, కరాడి అనిల్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ...భవిష్యత్తు లో భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రపంచ దేశాల్లో పురోగమనతి సాధిస్తున్న సందర్భంగా కార్యకర్త లు నాయకులు నిబద్ధతతో పని చేయాల్సిన అవసరం ఉందని దేశ అభివృద్ధి చెందాలంటే భావితరాలు భవిష్యత్తు హాయిగా ఉండాలంటే కేవలం భారతీయ జనతా పార్టీ తోనే అభివృద్ధి ఎలాంటి సంక్షేమైనా సాధ్యమని దేశ తిరోగతి సాధించాలంటే నరేంద్ర మోడీ సారథ్యంలో బిజెపితోనే సాధ్యమని అన్నారు. ప్ర పంచ దేశాల్లో అత్యధిక సభ్యత్వంలో పార్టీగా భారతీయ జనతా పార్టీ చరిత్ర పుటల్లో లిఖించడం జరిగిందని అన్నారు. ఈ సంద ర్భంగా నూతనంగా ఎన్నుకున్న అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలి పారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బందారు దానయ్య, తూల శంకరయ్య గౌడ్, బందారు శ్రీశైలం కురుమ, కాలే శ్రీహరి, సుధాకర్ గౌడ్, మేకల తరుణ్ కుమార్, ప్రాణేష్ , దత్తు గ్రామ పెద్దలు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

**: డివిజన్ అధ్యక్షుడు కొప్పుల దినేష్**



బంగారు శృతికి క్రియాశీలక సభ్యత్వాన్ని అందజేస్తున్న కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ, కొప్పుల దినేష్, సందడి సురేందర్ రెడ్డి తదితరులు

**మలక్ పేట ,డిసెంబర్ 30, ప్రభాతవార్త:** బిజెపి సభ్యత నమో దు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని ముసారాంబాగ్ డివిజన్ అధ్యక్షుడు కొప్పుల దినేష్ పేర్కొన్నారు. డివిజన్ కార్పొరే టర్ బొక్క భాగ్యలక్ష్మి, భాగ్యనగర్ జిల్లా బిజెపి ప్రధాన కార్య దర్శి సందడి సురేందర్ రెడ్డిలతో కలిసి కొప్పుల దినేష్ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతికి పార్టీ క్రియాశీలక సభ్య త్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. దేశ ప్రజల సంక్షేమం కోసం ప్రధాని మోడీ పలు సంక్షేమ పథకాలను చేపడుతు న్నారని పేర్కొన్నారు. ప్రధాని మోడీ సారథ్యంలో దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్ జి, నాయకులు గజానంద్, తులసి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల నగర్‌లో కార్పొరేటర్ పర్యటన



**మల్కాజిగిరి డిసెంబరు30,ప్రభాతవార్త :** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని తిరుమల నగర్ లో కార్పొరేటర్ వై ప్రేమ్ కు మార్ జలమండలి జిఎం సునీల్ కుమార్ డీజీఎం అక్షిత మేనేజర్ నవీన్ తో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా తిరుమల నగర్ జోహార్ నగర్ ఏరియాలలో మంజీరా వాటర్ ప్రెషర్ తక్కువగా రావడంతో కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడం జరిగింది వెంటనే స్పందించి అధికారులను పిలిపించి సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాబు కిషోర్ నారాయణ తో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు

## విశ్వసనీయతతోనే బ్యాంకులు అభివృద్ధి చెందుతాయి: స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



నూతన సంవత్సరం క్యాలెండర్ను ఆవిష్కరిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బ్యాంక్ చైర్మన్ నంగునూరు చంద్రశేఖర్ తదితరులు

**మలక్ పేట ,డిసెంబరు 30, ప్రభాతవార్త:** విశ్వసనీయత తోనే బ్యాంకులు అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. తిరుమల బ్యాంకు ఖాతాదారులకు అందిస్తున్న సేవలు అనిర్వచనీయ మని పేర్కొన్నారు. మలక్ పేటలో జరిగిన కార్యక్రమంలో తిరుమల బ్యాంక్ రూపొందించిన 2025 సంవత్సర నూతన క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై బ్యాంక్ చైర్మన్ నంగనూరి చంద్ర శేఖర్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు నమ్మకాన్ని కల్పించడం ద్వారానే బ్యాంకులు మరింత అభివృద్ధి సాధిస్తాయన్నారు. వినియోగదారుల కోసం మెరుగైన బ్యాంకింగ్ సేవలు భవిష్యత్తులో అందించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించడంలో భాగంగా గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సీఎం కప్ పోటీల ను నిర్వహిస్తూ క్రీడాకారుల ప్రతిభను గుర్తించి వారికి అవకా శాలను కల్పిస్తుందన్నారు. బ్యాంకు చైర్మన్ నంగునూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఖాతాదారులకు నమ్మకమైన సే వలను అందిస్తూ దినదినాభివృద్ధి సాధిస్తున్నామని తెలిపా రు. త్వరలో సంతోష్ నగర్ లో మరో బ్రాంచ్ ని ప్రారంభి స్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్, శ్రీనివాస్ స్వామీజీ, జీఎం శోభనాద్రి, శర్మ, బ్యాంకు ఇన్ చార్జి రవిశంకర్, బ్యాం కు డైరెక్టర్లు, ఖాతాదారులు పాల్గొన్నారు

# వచ్చే నెల 6న సువాసిని పూజ

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:** కుర్తాళ పీఠాధిపతులు జగద్గురు శ్రీసిద్దేశ్వరానందభారతీ మహాస్వామి వారి దివ్య సమక్షంలో శ్రీ శక్తిపీఠాధీశ్వరి మాతాజీ శ్రీరమ్యానందభారతీస్వామిని వారి ఆధ్వర్యంలో వారి 39వ జన్మోత్సవం సందర్భంగా జనవరి 6వ తేదీన బీబీనగర్ మగ్దూంపల్లి భైరవపురిలో 2000 మంది మహిళలతో జరుగు సువాసిని పూజకి సంబందించిన కరప త్రాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త అనంతలక్ష్మి ఆవిష్క రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఠాధిపతు లు జగద్గురువులు శ్రీస్వామివారి సమక్షంలో మాతాజీ గత కొన్ని సంవత్సరాలుగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో అనేక సువాసిని పూజలు నిర్వహించటం చాలా గొప్ప సేవ అని, సువాసినీ పూజ నిత్య సుమంగళి యోగాన్ని, ఐశ్వర్యాన్ని, అభీష్టసిద్ధిని ప్రసాదిస్తుందని, లోకకళ్యాణార్థం ప్రతిఒక్కరికి అమ్మవారి అనుగ్రహం లభించడం కోసం హిందూ ధర్మ రక్షణలో మహత్తరమైన మహిళా శక్తిని ఏకీకృతం చేయడం కోసం జరిగే సువాసిని పూజలో 2000 మహిళలు పాల్గొనా లని తెలిపారు.మునిపల్లె సువర్ణలత మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు పూజ ప్రారంభ మౌతుందని, రిజిస్టర్ చేసుకు న్న సువాసినులకు మాత్రమే పూజ జరుగుతుందని, పూజ లో పాల్గొన్న వారికి అమ్మవారి ప్రసాదం, చీర, సారే, అన్న ప్రసాద వితరణ అందజేస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో సువర్ణలత, అరుణ, హేమ, రాజ్యలక్ష్మి, పద్మ, శ్రీదేవి, దివ్య, సంజన, ప్రశాంతి, మల్లిక పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న మహిళలు

## వంశరాజ్‌ల అభ్యున్నతికి తన వంతు కృషి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



రామంతాపూర్‌లో వంశరాజ్ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శ్రీవాణి తదితరులు

**రామంతాపూర్, డిసెంబరు 30 ప్రభాతవార్త :** వంశరాజ్ కులస్థుల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమ వారం రామంతాపూర్ వంశరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వ ర్యంలో రూపొందించిన కొత్త సంవత్సరం క్యాలెండర్‌ను స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి, బిఆర్ఎస్ సీనియర్ నేత గంధం నాగేశ్వర్‌రావు, పలువురు సంఘం నేతలతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వంశరాజ్‌లు ఆర్థికంగా, సామాజికం గా రాణించేందుకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్య, వైద్యపరంగా ఎలాంటి అవసరం ఉన్నా తనను సంప్రదించాలని సూచించారు. అర్హులైన వంశరా జ్‌లకు పెన్షన్, రేషన్‌కార్డులు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటా యించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నా రు. కార్పొరేటర్ శ్రీవాణి మాట్లాడుతూ రామంతాపూర్‌లో వంశరాజ్ సంఘం కులస్థులకు ప్రభుత్వం నుంచి చేయూత అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు చిటికెల కృష్ణయ్య, అధ్యక్షుడు రాసిని బాల స్వామి, ప్రధాన కార్యదర్శి ఇరగజీవ తిరుపతయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ పాయసం గోపాల్, ఉపాధ్యక్షుడు చిన్న కృష్ణ, వెంకటయ్య, కోశాధికారి చందు, వేణు, పెద్ద నరసింహ్, మల్లయ్య, కాశన్న, జంగయ్య, శ్రీనివాసులు, చిన్న నరసం హ, యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు జి.బాలు, సి.రా మకృష్ణ, జి.వీరస్వామి, బాలచందర్, అంజనేయులు, బాల స్వామి, శ్రీనివాసులు, సురేష్, మల్లేష్, శివ పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి : మీర్‌పేట్ ఇన్స్‌పెక్టర్ నాగరాజు

**సరూర్‌నగర్, డిసెంబరు 30 ప్రభాతవార్త:** నూతన సంవత్సర వేడుకలను ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని మీర్‌పే ట్ ఇన్స్‌పెక్టర్ కీసర నాగరాజు కోరారు. కొత్త సంవత్సరం ప్రారంభ వేళ ఎలాంటి అప శృతులకు చోటివ్వరాదని ఆయన అన్నారు. నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో ఆయన పలు సూచనలు చేశారు. కొత్త సంవత్సరానికి స్వాగ తం పలుకుతూ ఆనందంలో ఎవ్వరూ గానీ వాహనాలు తాగి నడపరాదనీ ముఖ్యంగా యువత జాగ్రత్తగా ఉండాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌ను తప్పని సరిగా నిర్వహిస్తామనీ అయితే ఎవరైనా తాగి పట్టుబడితే చట్టప్రకారం చర్యలు ఉంటాయని ఇన్స్‌పెక్టర్ స్పష్టం చేశారు. 31వ తేదీ మంగళవారం అర్ధరాత్రి 12 దాటిన తర్వాత ఒంటి గంట వరకు మాత్రమే దుకాణాలు, హోటళ్ళు, రెస్టారెంట్లు తెరుచుకోవడానికి అనుమతి ఉందనీ ఆ తర్వాత వాటితో పాటు పాన్‌షాపులను మూసివేయాలని ఆయన సూచించారు. నూతన సంవత్సరం వేళ రోడ్లపై వాహనాలు వేగంగా నడుపుతూ రోడ్ల మధ్యలో ఆపి శుభా కాంక్షలు తెలుపుకోవడం.. కేకులు కట్ చేయడం వల్ల ఇబ్బం దులు అవుతాయనీ ఈ మేరకు ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నందున అలాంటివి చేయకూడదని ఆయన కోరారు. ప్రజలకు అసౌకర్యం కలిగించే పనులు చేయవద్దని ఆయన తెలిపారు. ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తారని నాగరాజు వెల్లడించారు.

## బాలాపూర్ పిఎస్ పరిధిలో ఎసిపి తనిఖీలు



హోటళ్లు, మండీ రెస్టారెంటలతో తనిఖీలు చేస్తున్న మహేశ్వరం ఎసిపి లక్ష్మీకాంత్‌రెడ్డి

**సరూర్‌నగర్, డిసెంబరు 30 ప్రభాతవార్త:** నూతన సంవత్సర వేడుకలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫాంహౌస్‌లు, హోటళ్లు, మండీ రెస్టారెంట్లను పోలీసులు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా మహేశ్వరం ఎసిపి లక్ష్మీకాంత్‌రెడ్డి స్థానిక బాలాపూర్ ఇన్స్‌పెక్టర్ సుధాకర్, ఎస్ఐలు షేక్ యూసుఫ్ జాని, శ్రీనివాస్, ప్రసాద్, సిబ్బందితో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించి ఫాంహౌస్‌లు, హోటళ్లు, మండీ రెస్టారెంట్లను పరిశీలించారు. ఈ మేరకు కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా చట్టవ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎసిపి హెచ్చరించారు.

## పహాడీషరీఫ్ పిఎస్ పరిధిలో ఫాంహౌస్‌ల తనిఖీలు



ఫాంహౌస్‌లలో తనిఖీలు నిర్వహిస్తున్న పహాడీషరీఫ్ ఇన్స్‌పెక్టర్ గురువారెడ్డి

**సరూర్‌నగర్, డిసెంబరు 30 ప్రభాతవార్త:** నూతన సంవత్సర వేడుకలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫాంహౌస్‌లను పోలీసు లు తనిఖీ చేశారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం మహే శ్వరం ఎసిపి లక్ష్మీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇన్స్‌పెక్టర్ గురు వారెడ్డి, డిఐతో పాటు పలువురు ఎస్ఐలు, సిబ్బంది జల్‌పల్లి, మామిడిపల్లి గ్రామల పరిధిలోని పలు ఫాంహౌస్‌లను తనిఖీ చేశారు. కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అసాం ఘిక, చట్ట విరుద్ధ కార్యక్రమాలు జరుగకుండా తీసుకుంటున్న చర్యల్లో భాగంగా వారు విస్తృతంగా తనిఖీలు చేశారు.

## రామంతాపూర్ బీరప్పస్వామి దేవాలయం కమిటి ఎన్నిక



రామంతాపూర్ బీరప్పస్వామి ఆలయం చైర్మన్‌గా ఎన్నికైన శాగ రవీందర్, బిక్షపతిలను సత్కరిస్తున్న ఆలయ కమిటి నేతలు

**ఉప్పల్, డిసెంబరు 30 ప్రభాతవార్త :** రామంతాపూర్ కురుమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కామరాతి బీరప్ప స్వామి దేవాలయం చైర్మన్‌గా శాగ రవీందర్, ప్రధాన కార్యదర్శిగా బాలం బిక్షపతి, రేణుక ఎల్లమ్మ దేవాల యం అధ్యక్షులుగా రావుల బీరప్ప, ప్రధాన కార్యదర్శి కొడె యాదయ్య, రామంతాపూర్ కురుమ సంఘం అధ్యక్షులుగా రావుల జంగయ్య, ప్రధాన కార్యదర్శిగా బండ అంజయ్య, రామంతాపూర్ యూత్ అధ్యక్షునిగా బాలం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా రావుల మహే ష్‌లు ఎన్నికైనట్లు కమిటి నేతలు తెలిపారు. ఈ సంద ర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బీరప్పస్వామి ఆలయం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమ సం ఘం నేతలు గొరిగె మల్లేష్, కంకల ఎలేందర్, రేవు కృ ష్ణయ్య,వల్లూరు మల్లయ్య, శాగ శ్రీనివాస్, రేవు నరసిం మా, కొడె శ్రీశైలం, సంఘం నేతలు పాల్గొన్నారు.

## బ్రెయిలీ లిపి పోటీలో ఉప్పల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు

**ఉప్పల్, డిసెంబరు 30 ప్రభాతవార్త :** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, రాజనీతి శాస్త్ర విభాగం, తెలుగు విజన్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం బ్రెయిలీ లిపిని ప్రోత్సహిస్తూ అంధ విద్యా ర్థుల కోసం నిర్వహించిన బ్రెయిలీ లిపి, ఉక్త లేఖనం, పాఠ్యపఠనం రాష్ట్ర పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పోటీలలో ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొని విద్యార్థులకు సహకారం అందించారు. అంధ విద్యార్థులతో ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పా ల్గొని ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు పి.విజయ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ పిఒ జల్దా విశ్వనాద్‌కుమార్, చరిత్ర అధ్యాపకులు పి.వెంకటే శ్వర్లు, పలువురు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## సరస్వతినగర్ కాలనీ అధ్యక్షుడిగా ప్రభాకర్‌రెడ్డి



సరస్వతినగర్ నూతన కార్యవర్గం

**సైదాబాద్, డిసెంబరు 30 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సరస్వతినగర్ కాలనీ సంక్షేమ సం ఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కాలనీ అధ్యక్షుడిగా ఎన్.ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సి.చెన్నారెడ్డి, కోశాధికారిగా సిహెచ్.భాస్కర్‌రెడ్డి, సలహా దారులుగా జి.రామారావు, శ్రీపతి శ్రీనివాస్, ఉపాధ్యక్షు లుగా జి.నర్సింహారెడ్డి, కె.సురేందర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా ఎం.మధుసూధన్‌రావు, డి.వి.రమణా రెడ్డి, సాంస్కృతిక కార్యదర్శిగా ఎన్.వినోద్ కుమార్, న్యాయ సలహాదారుగా జి.బి.రుషికేష్ రెడ్డి, కార్యవర్గ స భ్యులుగా ఎన్.గోవర్ధన్‌రెడ్డి, పి.రాజారాం రెడ్డి, బి.శ్రీని వాస్ గుప్తా, ఎం.రాఘవేంద్ర రెడ్డి, ఎం.రాకేష్‌రావు, ఎస్.రమేష్ కుమార్, ఎం.సుధాకర్, డి.వీరస్వామిలు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం మూడేళ్లపాటు పదవిలో కొనసాగనుంది.

## సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

**నాచారం, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** సుమారు రూ. 54 లక్షల రూపాయల వ్యయంతో నాచారం ఓల్డ్ విలేజ్ లో చేపట్టిన సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభ మయ్యాయి. జరుగుతున్న పనులను కార్పొరేటర్ పర్యవేక్షించారు. రోడ్డు నాణ్యతలో లోపాలుంటే సహిం చేది లేదని కార్పొరేటర్ తెలియజేశారు. ఈ సందర్భంగా నాచారం ఓల్డ్ విలేజ్ గ్రామస్తులు కార్పొరేటర్‌కు కృతజ్ఞ తలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సుమారు 30 సంవత్సరాల క్రితం జరిగిన అభివృద్ధి తర్వాత మళ్లీ నాచారం డివిజన్ లో భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తి చేయడం జరిగిందని, మంచినీటి సమస్యలు పరిష్కరిం చామన్నారు. నేటితో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు కూడా ప్రారంభం అవ్వడం చాలా సంతోషకరమని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, భూపాల్ రెడ్డి, సాయిబాబా, ప్రేమ్ కుమార్, సత్తయ్య, యాదగిరి, జగత్, భరత్, ప్రశాంత్, శ్యామ్, సాయి, నరేందర్, సన్ని, శ్రీనివాస్, కృష్ణ, బాలకృష్ణ తదిత రులు పాల్గొన్నారు .

## అయ్యప్పస్వామి దేవాలయ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే బీఎల్ఆర్



అయ్యప్ప స్వామి మండపంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్,సాయిజన్ శేఖర్ తథితరులు

**నాచారం, డిసెంబర్ 30 ప్రభాతవార్త** నాచారం సావర్క ర్ నగర్ లోని అయ్యప్ప స్వామి దేవాలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల య నిర్వాహకులు బండ శేఖర్ రెడ్డి,టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్, మల్లేష్ యాదవ్,మేకల ముత్యం రెడ్డి,విఠల్ యాదవ్, కట్ట బుచ్చన్న గౌడ్, భూపాల్ రెడ్డి ,రామ్ చందర్, టేకి రాజశేఖర్, మల్లి కార్జున్, యూసుఫ్, శ్రీనివాస్ గౌడ్, సంతోష్ గౌడ్, బాలరాజ్, శ్రీనివాస్,లడ్డు, శివ, ఐలయ్య,పీడి మూర్తితో పాటు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## చంపాపేటలో అమావాస్య సందర్భంగా అన్నదానం



అన్నదానం చేస్తున్న కమిటీ చైర్మన్ భగవాన్

**సైదాబాద్, డిసెంబరు 30 ప్రభాతవార్త:** అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదని శ్రీశ్రీశ్రీ మాత అన్నపూర్ణే శ్వరి అన్నప్రసాద వితరణ కమిటీ చైర్మన్ భగవాన్ అన్నారు. అమావాస్య సందర్భంగా భగవాన్ ఆధ్వర్యం లో చంపాపేటలోని శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం సమీపంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గత 20 నెలలుగా శ్రీశ్రీశ్రీ మాత అన్నపూర్ణేశ్వరి అన్నప్రసాద వితరణ కమిటీ ఆధ్వ ర్యంలో అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి ముదిరాజ్, సుశీల్ కుమార్, సంతో ష్, ప్రవీణ్, ఘనసాల వెంకటేష్, టింగ్లికార్ రాజేష్, శా న్వాజ్, రమేష్ ముదిరాజ్, శ్రీను నాయక్, మహేశ్వర్ రెడ్డి, ఆడెళ్ల రాజు, హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ఎల్.బి.నగర్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:** కొత్తపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువు కున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్ర మాన్ని నిర్వహించారు. 2002-03 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో వారి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసు కున్నారు. పూర్వ విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు, వ్యా పార రంగాలలో కొనసాగుతున్నారు. ఈ సమ్మేళనంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, రామ్‌రెడ్డి, వసుమతి, సు జాత, అరుణ, హైమావతి, భారతి, నర్సింగ్‌రావు, పద్మ నాభం, పూర్వ విద్యార్థులు స్వామి, ప్రవీణ్, శ్రీను, రాఘ వేంద్ర, సతీష్‌గౌడ్, రాజేంద్రప్రసాద్, దీప, వర లక్ష్మి, కవిత, ధనలక్ష్మి, దుర్గాప్రసన్న, శ్వేతా పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం డైరీ ఆవిష్కరించిన మంత్రి కొండ



మంత్రి సురేఖతో డైరీ ఆవిష్కరింపజేస్తున్న విజయరంగ

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:** నూతన సంవత్సరం 2025 డైరీని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ సోమవారం ఆవిష్కరింప జేశారు. లయన్స్‌క్లబ్ జిల్లా చైర్మన్ లయన్ డాక్టర్ బి.విజయరంగ రూపొందించిన నూతన సంవత్సరం డైరీని సెక్రటేరియట్ లోని మంత్రి కార్యాలయంలో ఆవిష్కరింపజేశారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్ఎల్ఏగా విజయం సాధించి సంవత్సరము పూర్తి చేసుకుని మంత్రి పదవిలో రాష్ట్ర ప్రజలకు అన్నివేళలా అం దుబాటోలో ఉంటున్నారని ఈ సందర్భంగా విజయరంగ తెలిపారు.

## అమావాస్య రోజు అన్న ప్రసాదం వితరణ

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ స్టేట్ మహిళ విభాగం ఆధ్వర్యంలో కొత్తపే ట చౌరస్తాలోని భవానిమాత దేవాలయం వద్ద నిర్వహించిన అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్, ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివా స్‌గుప్త ముఖ్యఅతిథిగా హాజరై భక్తులకు అన్న ప్రసాదాన్ని పంపి ణీ చేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ అన్నప్రసాద వితరణ ద్వారా కొంత మంది కడుపు నింపిన వాళ్లమవుతామని అన్నారు. నిరంతరం ఎటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహిం చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గరపు దయా నంద్‌గుప్త, చకిలం రమణయ్య, పబ్బ శేఖర్, కటకం శ్రీనివాస్ గుప్త, ఐవిఎఫ్ ప్రెసిడెంట్ కాచం కృష్ణమూర్తి, గౌరిశెట్టి ప్రభాకర్, జిన్నాం వేణు, ఐవిఎఫ్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న, చందా భాగ్యలక్ష్మి, మంజుల, కోశాధికారి అనిత,మనిమాల, సరిత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాలభైరవ ఆలయంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పూజలు

**ఉప్పల్, డిసెంబరు 30 ప్రభాతవార్త :** ఉప్పల్‌లోని శ్రీ కాల భైరవస్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా జరిగిన ప్రత్యే క పూజ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ఉదయం పూజ నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మె ల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ శ్రీ కాల భైరవస్వామి ఆలయం అభివృద్దికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఆల యంలో భక్తులకు తగు సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో అన్న దానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి నేతలు కంచె మీది శివయ్య, శామీర్‌పేట వినోద్‌రెడ్డి, ఉపేందర్, పూజల లక్ష్మ ణ్, కన్నయ్య పంతులు, ఈగ సంతోష్, బిఆర్ఎస్ సీనియర్ నేత లు జెట్ట కిషోర్, బాషపల్లి నిరంజన్‌చారి, అన్య బాలకృష్ణ, గుడి మధుసూధన్‌రెడ్డి ఆలయ కమిటి నేతలు, భక్తులు పాల్గొన్నారు.

## రామంతాపూర్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



రామంతాపూర్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**రామంతాపూర్ డిసెంబరు 30 ప్రభాతవార్త :** రామంతాపూర్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం యాదవ సం ఘం భవనంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిధి గా పాల్గొని కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమను పంచే పండుగ అన్నారు. క్రిస్మస్ వేడుకలు ఆనందోత్స వాలతో చేసుకోవాలని, క్రిస్టియన్ సోదరులకు తన వంతు సహకా రం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఎం. రవీందర్‌రెడ్డి, జి.జాన్‌ముల్లర్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎం.డి.రఫీక్, అకారపు అరుణ్‌పటేల్, వల్లపు శ్రీకాంత్‌యాదవ్, ఉపేందర్‌రెడ్డి, నామ్ రాజిరెడ్డి, జలీల్ పాషా, ఉదయ్‌భాస్కర్, సతీ ష్‌గౌడ్, మీటుగౌడ్, భాస్కర్, జంగయ్య,భూరన్, సాయి, చింటూ, అరుణ్, సాయి, పాస్టర్ కిరణ్, ఇజ్రాయిల్,జైపాల్, జాఘవ, శ్యాముల్, ప్రకాష్, చంద్రమోహన్, మనోజ్, సురేష్ పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం స్మశానవాటికకు స్థలం సేకరణ : బన్నాల గీత



పద్మశాలి సంఘం స్మశానవాటిక స్థలం కేటాయించాలని కార్పొరేటర్ బన్నాల గీతకు వినతి పత్రం ఇస్తున్న సంఘం నేతలు

**ఉప్పల్, డిసెంబరు 30 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్‌లో పద్మశాలి సంఘం స్మశానవాటికకు స్థల సేకరణకు తన వంతు సహకారం అందిస్తానని స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం చిలుకానగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో భక్త మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యం లో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్‌ను కలిసి వినతి పత్రం అంద జేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో అన్ని కులాలకు స్మశానవాటికలు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, పద్మశాలి సంఘం స్మశానవాటికకు స్థలం కేటాయించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పద్మశాలి కులస్థులు ఆర్థికంగా, సామాజికంగా రాణించాలని సూ చించారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్‌లను త్వరలోనే కలిసి విన్నవిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు కొక్కొండ జగన్, బింగి శ్రీనివాస్, పద్మశాలి సంఘం నేత లు సకినాల ప్రసాద్, బెజగం శ్రీనివాస్,నాగార్జున, దాసరి శ్రీని వాస్, దేవసాని బాలచందర్, సామల నాగరాజు, నర్సింగ్‌రావు, అంజయ్య, రమేష్, అంజనేయులు, చందు, కృష్ణ, లక్ష్మినారాయణ, శ్రీనివాస్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హరిహర క్షేత్రంలో వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు : చైర్మన్ రమేష్

**మలక్ పేట ,డిసెంబర్ 30, ప్రభాతవార్త :** మలక్ పేట పల్టన్ లోని శ్రీ హరిహర క్షేత్రంలో ధనుర్మాస ఉత్స వాలు ఘనంగా కొనసాగుతున్నాయని దేవాలయం చైర్మన్ సూగు రు రమేష్ పేర్కొన్నారు. ప్రతిరోజు దేవాలయంలో పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను వైభవంగా జరుపుతున్నారు. దేవాల యానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనుర్మాస ఉత్సవాలు జనవరి 13వ తేదీ సోమవా రం వరకు కొనసాగుతాయని తెలిపారు. ధనుర్మాసాన్ని పురస్క రిం చుకుని ప్రతిరోజు ఉదయం 6:30 నుంచి ఆరాధన అలంకార ము, ధనుర్మాస అర్చనలు, నివేదన, ఉదయం 7 గంటలకు తిరుప్పావై ప్రబంధ సేవాకాలము,మంగళ శాసనము,పాసుర విన్నపము, తీ ర్థ ప్రసాద గోష్టి కార్యక్రమాలను నిర్వహించనునట్లు వివరించారు.